# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 540 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :12 గురువారం 13 మార్చి 2025

DIGITAL EDITION


## మహాలక్ష్మి పథకం


## ఓ గేమ్ ఛేంజర్..

ప్రజా గొంతుక డెస్క్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యాయి. ముందుగా ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తున్నారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల కలల సాకారానికే ఈ బడ్జెట్ అని అన్నారు. సామాజిక న్యాయం, సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజలే కేంద్రంగా రాష్ట్రంలో పాలన కొనసాగుతోందని పేర్కొన్నారు. అభివృద్ధి, ప్రగతి వైపు అడుగులు పడుతున్నాయని అన్నారు. రాష్ట్ర అభివృద్ధే తమ ధ్యయమని తెలిపారు. ఇప్పటి వరకు అన్నదాతలకు రూ. 25 వేల కోట్ల రుణమాపీ చేశామని అన్నారు. తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని తెలిపారు.దేశంలోనే అత్యధికంగా తెలంగాణలో వరి ఉత్పత్తి అవుతోందని, వరి రైతులకు రూ. 500 బోనస్ ఇస్తున్నామని ఇప్పటి వరకు రూ. 1,206 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయణించేందుకు వెసులుబాటు కల్పించామని అన్నారు. రూ. 500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని పేర్కొన్నారు. మరోవైపు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో యవతలో నైపుణ్యాన్ని పెంచుతున్నామని అన్నారు. పేదకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేస్తున్నామని తెలిపారు. నిరుపేదలను అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకుని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి రైతుకు రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేశామని తెలిపారు. %ు+ూజ%ని మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని అన్నారు.ఆరోగ్య శ్రీ పరిధిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు పెంచామని.. కొత్తగా 163 సేవలను కూడా అరోగ్యశ్రీ పరిధిలోని తీసుకొచ్చామని అన్నారు. బీసీలకు 42 శతం రిజర్వేషన్లు కల్పించబోతున్నామని పేర్కొన్నారు. సెక్రటేరియట్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నామని, జయజయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా గుర్తించామని అన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి రూ. 12వేల సాయం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద వ్యవసాయ కూలీలకు రూ. 12వేలు ఇస్తున్నామని అన్నారు. నీటి వాటా కోసం కృష్ణా ట్రిబ్యురీనల్ ముందు వాదనలు వినిపించామని, భావి తరాలకు నీటి వనరులను భద్రపరిచేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం ఓ గేమ్ ఛేంజర్ అంటూ అభివర్ణించారు. ఉచిత బస్సు పథకానికి రూ. 5,005 కోట్లు ఖర్చు చేశామని అన్నారు. ఏడాదిలోనే 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తే చేశామని, ప్రపంచ స్థాయి ఆటగాళ్లను తయారు చేసేందుకు స్పోర్ట్స్ యూనివర్సిటీ రూపుదిద్దుకుంటోందని తెలిపారు. రాష్ట్రానికి రూ. 1.78 వేల కోట్ల పెట్టుబడులను ప్రభుత్వం తీసుకొచ్చిందని.. ఆ పెట్టుబడుల ద్వారా 49,500 మందికి ఉపాధి లభించనుందని అన్నారు.



## చంద్రబాబు రిక్వెస్ట్ కు మోదీ గ్రీన్ సిగ్నల్

ప్రజా గొంతుక డెస్క్ ఏపీ విషయంలో కేంద్రం ఉదారంగా వ్యవహరిస్తోంది. 2014 తర్వాత మూడుసార్లు కేంద్రంలో ఎన్డీఏ అధికారంలోకి వచ్చింది. అందులో రెండుసార్లు టిడిపి ఎన్డీఏ లో కీలక భాగస్వామిగా ఉండేది.అయితే ఈసారి మాత్రం ఏపీ విషయంలో మోది ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ఏపీ అభ్యర్థనలను పరిగణలోకి తీసుకుంటున్నారు. కీలక ప్రాజెక్టులకు ఆమోదముద్ర వేస్తున్నారు. పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారు. రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారుల నిర్మాణంలో కూడా అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇప్పుడు తాజాగా మరోసారి ఏపీ అడిగిన నిధులను ఇచ్చేందుకు సమ్మతించారు. ఈ నిర్ణయం ఇప్పుడు ఏపీ ప్రభుత్వానికి భారీ రిలీఫ్ గా మారనుంది.



## ఉదయనిధి స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు


ప్రజా గొంతుక డెస్క్ లోక్‌సభ నియోజకవర్గ పునర్విభజన విషయంలో తమిళనాడు కేంద్రం విమర్శలు గుప్పిస్తోంది. డీలిమిటేషన్ వల్ల తమిళనాడులో లోక్ సభ స్థానాలు తగ్గుతాయని ఆ ప్రాంత నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.నేపథ్యంలో తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్థాలిన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఓ కార్యక్రమంలో భాగంగా ఉదయనిధి 72మంది జంటలకు సామూహిక వివాహాలు జరిపించారు. ఆ తర్వాత ఆయన మాట్లాడుతూ..కొత్తగా పెళ్లయిన జంటలు అత్యవసరంగా పిల్లల్ని కనాలని కోరారు. అయితే ఎక్కువ మందిని మాత్రం కనొద్దని సూచించారు. "2026 తర్వాత అమల్లోకి వచ్చే ఈ డీలిమిటేషన్ ప్రక్రియ జనాభా ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాలను తిరిగి రూపొందిస్తుంది. రాష్ట్రాల్లోని జనాభాకు సరైన ప్రాతినిధ్యం లభించేలా పార్లమెంటులో, అసెంబ్లీల్లో సీట్లుండేలా చూసే ప్రక్రియలో ఎక్కువ సీట్లు ఇవ్వాలంటే.. కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు జనాభా సంఖ్యను పర్యవేక్షిస్తోంది. తమిళనాడుతో సహా దక్షిణాది రాష్ట్రాలు చాలా ఏళ్లుగా జననాల రేటును నియంత్రిస్తూ వస్తున్నాయి. పార్లమెంటరీ ప్రాతినిధ్యంలో దక్షణాది వాట తగ్గే ఛాన్స్ ఉంది" అని స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేశారు.



## దమ్ముంటే విగ్రహాలపై చేయి వేసి చూడు..

ప్రజా గొంతుక డెస్క్ కేటీఆర్కు అధికారం పోయి రోడ్డుమీద పడ్డా అహంకారం తగ్గలేదు.కాంగ్రెస్ తల్లి, రాహుల్ గాంధీ తండ్రి విగ్రహాలను ప్యాక్ చేస్తామంటూ కేటీఆర్ అహంకారంతో మాట్లాడుతున్నారు.దమ్ముంటే విగ్రహాలపై చేయి వేసి చూడు కాంగ్రెస్ కార్యకర్తలు బట్టలూడదీసి కొడతారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్. గవర్నర్ ప్రసంగాన్ని అవమాన పరిచే విధంగా కేటీఆర్ మాట్లాడ్డం ఆయన అహంకారానికి పరాకాష్ట అన్నారు. గవర్నర్కు కేటీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గవర్నర్లను అవమానించిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదంటూ విమర్శించారు. రెచ్చగొట్టే మాటలు మాట్లాడి కాంగ్రెస్ కార్యకర్తల సహనాన్ని పరీక్షించొద్దు సూచించారు.రైతు రుణ మాఫీ లెక్కలు తెలియకుండా కేటీఆర్ అవాస్తవాలు మాట్లాడుతున్నారు. కేటీఆర్ క్షేత్రస్థాయిలో పర్యటిస్తే కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల అమలు తీరు తెలుస్తుందన్నారు. కేసీఆర్ కుటుంబం గొప్పగా చెప్పుకుంటున్న కాళేశ్వరం, మేడిగడ్డ నాణ్యత ఏంటో బయపడినా మళ్లీ వాటి గురించి మాట్లాడడం కేటీఆర్ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. కేసీఆర్ కుటుంబం అవినీతికి కాళేశ్వరం ఒక ఏటీఎంలా ఉపయోగపడిందన్నారు. కులగణనలలో తప్పుడు లెక్కలు చెబుతున్నామని అంటున్న మీరు సమగ్ర కుటుంబ సర్వే వివరాలను పదేళ్లుగా అధికారంలో ఉన్న ఎందుకు బహిర్గతం చేయలేదు..? అని నిలదీశారు. కేసీఆర్ ఇప్పటికైనా ప్రతి పక్షనేతగా అసెంబ్లీకి రావడాన్ని స్వాగతిస్తున్నామన్న ఆయన, ప్రతిపక్ష నేతగా కేసీఆర్ అసెంబ్లీకి హాజరై...ప్రభుత్వానికి సలహాలు సూచనలు చేస్తే బెటర్ అన్నారు.






## జగన్‌కు రాజకీయ భవిష్యత్ లేదు..

ప్రజా గొంతుక డెస్క్ వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ చుట్టూ కోటరీ ఉందని.. దాంతో ఆయనకు తీవ్ర నష్టం జరుగుతుందని, దాని నుంచి బయటపడకపోతే రాజకీయ భవిష్యత్ ఉండదని ఆ పార్టీ మాజీ నేత విజయ సాయిరెడ్డి అన్నారు.కాకినాడ పోర్టులో వాటాలను అక్రమంగా బదిలీ చేయించుకున్నారనే కేసులో విజయవాడ సీఐజీ రీజనల్ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. విచారణ ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. వైఎస్సార్‌సీపీలో తనను ఎదగకుండా కొందరు కిందకు లాగారని ఆరోపించారు. తన మనసులో జగన్‌కు సుస్థిరమైన స్థానం ఉందన్నారు. జగన మనసులో మాత్రం తనకు స్థానం లేదని.. అందుకే పార్టీ నుంచి బయటకు వచ్చానన్నారు. కోటరీ కారణంగానే తాను జగన్‌కు దూరమయ్యానని చెప్పుకొచ్చారు.





# శ్రీ మద్దెలమ్మ దేవాలయానికి విరాళం అందించిన శ్రీ జాలే నరసింహారెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 12, కొండమల్లేపల్లి.దేవరకొండ పట్టణంలోని మహబూబ్ నగర్ రోడ్డు లో కోలువుదీరిన శ్రీ మద్దెలమ్మ దేవాలయ నిర్మాణానికి చిత్రియాల శ్రీమంతులు మన ప్రియతమ నాయకులు గౌరవ శ్రీ జాలే నరసింహారెడ్డి పీసీసీసభ్యులు%డ ్రాూజూ% చైర్మన్ గారు.. 100,116 రూ,, ఒక లక్ష నూట పదహారు రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మద్దెలమ్మ దేవాలయ కమిటీ తరపున మరియు దేవరకొండ యాదవ సంఘం తరుపున లినరసింహారెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ వారి కుటుంబ సభ్యులపైన ఆ మద్దెలమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లపుడూ ఉంటాయన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జానియాదవ్,నక్కవెంకటేష్ యాదవ్, నేతాల వెంకటేష్ యాదవ్, దేవరకొండ యాదవ సంఘం అధ్యక్షుడు నల్లగాసు విజయ్ కుమార్ యాదవ్, శవ్వ వెంకటయ్య యాదవ్ , బచ్చబోయిన యాదయ్య యాదవ్, నేతాల నరసింహ యాదవ్, వెంకటేష్ డిష్, కన్నెబోయిన మల్లయ్య యాదవ్, నక్క వెంకటేష్ సిరమోని రాములు యాదవ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ప్రభుత్వ హయాంలోనే గ్రామల రోడ్లకు మహర్దశ.

## నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మార్చ్ 12. మెదక్ జిల్లా. శివ్వంపేట మండలం, లచ్చిరెడ్డిగూడెం గ్రామానికి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మంజూరైన సిసి రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి,తదితరులు హాజరై సీసీ రోడ్డు పనులను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి హయాంలో గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లకు నేడు మహర్దశ వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు,తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని,ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు,ఈ విధంగా అన్ని గ్రామాలను సముచితంగా అభివృద్ధి పరుస్తామని ఆవుల రాజిరెడ్డి అన్నారు. ప్రతినిత్యం ప్రజలో ఉంటూ సమస్యలను ప్రజల అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి సత్వర చర్యలు కోసం అధికారులు ఆదేశించడం జరుగుతుందని ఆవుల రాజిరెడ్డి అన్నారు.రైతుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రైతులు ఆధైర్యపడవద్దని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన సూచించారు,ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రాం రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,కాంగ్రెస్ నాయకులు మాధవరెడ్డి,దొంతి రెడ్డి నరసింహారెడ్డి,లక్ష్మీకాంతం సుధీర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి కమలాపూర్ సింగ్,సురేందర్ రెడ్డి, వెంకటరెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు అక్బర్,వారాల గణేష్ లచ్చిరెడ్డిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్,దుష్యంత్ రెడ్డి,ఇంద్రసేనారెడ్డి,హనుమంత్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి,మాణిక్ రెడ్డి,వజ్జా శీను,బాసంపల్లి ప్రభులింగం గౌడ్, కమలయ్య గారి వెంకటేష్,ఈసారపు శ్రీనివాస్ గౌడ్,ఈసారపు రాజు గౌడ్,అరుణ్,సోను,హరికృష్ణ,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రాబోయేస్థానికఎన్నికల్లో ప్రజలుబీజేపీపార్టీకి పట్టంకట్టడానికిసిద్ధంగాఉన్నారు

## గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.



నల్లబెల్లి మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ అధ్యక్షతన ముచ్చింపుల గ్రామ బూత్ అధ్యక్షులు ఊటుకూరి చిరంజీవి గౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో నియోజకవర్గంలో బీజేపీ పార్టీ నాయకత్వంపై విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్ దొమ్మటి శ్రీను గౌడ్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు బత్తిని మల్లికార్జున్ గౌడ్ ,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కక్కెర్ల సమ్మయ్య గౌడ్ ,బత్తిని కుమారస్వామి గౌడ్ ,దొమ్మటి బచ్చలు ,ఈరగోని లింగయ్య గార్లు బీజేపీ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు 66 మోసాలతో మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి కాలం వెళ్ళాదిస్తూన్నా ప్రభుత్వనికి గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందన్నారు.గత 2 నెలల క్రితం అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభ ఏర్పాటు చేసే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి నేడు మండలానికి ఒక గ్రామ పంచాయతీలో మాత్రమే ఇండ్ల కోసం ముగ్గులు పోసి ప్రజలను మోసం చేస్తున్నా ప్రభుత్వనికి రాబోయే స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పి బీజేపీ పార్టీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి ,పార్టీ సీనియర్ నాయకులు వల్లే పార్వతలు , పెరుమాండ్ల కోటి గారు, ముచ్చింపుల గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు ధర్మారం క్రాంతికుమార్ ,బోట్ల ప్రతాప్ గారు,పులి రజినీకాంత్ పాల్గొన్నారు.

# ప్రాథమిక కోన్నత పాఠశాలలో ఘనంగాస్వయం పరిపాలనా దినోత్సవం.

- ప్రతి ఒక విద్యార్థి భవిష్యత్తులో వివిధ రంగాలలో ఎదగాలి,
- బాల్య దశ నుండి విద్యార్థుల్లో సృజనాత్మకతను, నైపుణ్యాలను వెలికి తీయాలి,
- సృజనాత్మకత తో పాటు ఆలోచనతో పాఠశాల స్థాయిలోనే అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం,
- ప్రాథమిక కోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు,




గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 12( ప్రజా గొంతుక): గద్వాల జిల్లా గట్టు మండలం అంతంపల్లి గ్రామంలో ప్రభుత్వ కోన్నత పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వయం పరిపాలనా దినోత్సవం లో భాగంగా పాఠశాల హెడ్మాస్టర్ గా పి.వర్షిత ,పి ఈ టి లుగా నరేంద్ర ,భరత్ కలెక్టర్ గా, బి.వైష్ణవి , డిఇఓగా, ఈ.వైష్ణవి, ఎం ఈ ఓ గా, సి.శృతి లు మరియు వివిధ పోస్టులలో హెూదాల్లో క్రమశిక్షణతో చాలా హుందాగా వ్యవహరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ..విద్యార్థులు భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉద్యోగాలు సంపాదించి ప్రజలకు సేవ చేయాలని ఎన్ని ఇబ్బందులు ఎదురైన ఇష్టంతో కష్టమైన సరే భవిష్యత్తులో వివిధ రంగాలలో విద్యార్థులు ఎదిగి ఉన్నంత పేరు తీసుకురావాలని ఆశిస్తున్నాం అని ఆయన అన్నారు.బాల్య దశ నుండివిద్యార్థుల్లోసృజనాత్మకతను, నైపుణ్యాలను వెలికి తీయాలనే ఆలోచనతో పాఠశాల స్థాయిలోనే అనేక కార్యక్రమాలునిర్వహిస్తామని నాయకత్వ లక్షణాలను అభివృద్ధి పరిచేందుకు క్రమశిక్షణను పెంపొందించేందుకు స్వయం పరిపాలన దినోత్సవం దోహద పడుతుందని విద్యార్థుల్లో ఒక ఆకాంక్షను ఏర్పరుస్తుందని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పరుశురాం, అశోక్ ఎంవిఎఫ్ వాలంటరీ దానయ్యలు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం పరిమళించే యువ దంపతులకు హార్దిక శుభాకాంక్షలు.

జన్మ జన్మలకు ఇలా సేవచేసే భాగ్యం కలుగాలిప్రజలకోసం ప్రతిస్పందించే మనుసున్న ప్రజా ప్రతినిధి మన తాజా మాజీ సర్పంచ్ బుద్ద స్వర్ణలత భాగ్యరాజ్ బుద్ద స్వర్ణలత భాగ్యరాజ్ దంపతులకు శతమానం భవతి అని దీవెనలు అందించిన ప్రముఖులుపెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన గ్రామ ప్రజలుశివంపేట. ప్రజా గొంతక న్యూస్, మార్చ్ 12:



మానవత్వం పరిమళించే బుద్ద స్వర్ణలత భాగ్యరాజ్ యువ దంపతులకు పెళ్లి రోజు పురస్కరించుకొని సర్వత్ర హార్దిక శుభాకాంక్షలు తెలిపి అభినందించి ఆశీర్వదించారు. ఆది దంపతులైన వీరిద్దరూ జన్మ జన్మలకు ఇలా సేవచేసే భాగ్యం కలుగాలి అని దీవించారు. ప్రజల కోసం ప్రతిస్పందించే, పరితపించే మనుసున్న ప్రజా ప్రతినిధి మన తాజా మాజీ సర్పంచ్ బుద్ద స్వర్ణలతభాగ్యరాజ్ లు అని వేనోళ్ళ కొనియాడారు. బుద్ద స్వర్ణలత భాగ్యరాజ్ దంపతులకు పెళ్లి రోజు సందర్భంగా శతమానం భవతి అని దీవెనలు ప్రముఖులు దీవెనలు అందించి ఆశీర్వదించారు. వివరాల్లోకి వెళ్లితే మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయిపేట గ్రామానికి చెందిన వ్యవసాయ ముద్దుబిడ్డ బుద్ద రామయ్య బుద్ద బాలవ్వ మనుమడు, బుద్ద బాలయ్య పోచవ్వ దంపతుల కొడుకు బుద్ద భాగ్యరాజ్ చందాయిపేట గ్రామంలో అందరితో కలిసి మెలిసి ఉండి తనకు ఉన్న అనుభవంతో గ్రామంలో మంచిచెడులు తెలుసుకున్న భాగ్యరాజ్, సర్పంచ్ ఎన్నికల్లో ఆయన భార్య బుద్ద స్వర్ణలతభాగ్యరాజ్ 2019 వ సంవత్సరంలో గ్రామ పంచాయితీ సర్పంచ్ గా పోటీ చేయించి గ్రామ ప్రజలు గ్రామ ప్రజల ఆశీర్వాదంతో 951మెజార్టీతో ఘన విజయం సాధించారు. అప్పటినుంచి ప్రజాసేవలో ముందుండి గ్రామమలో నెలకొన్న సమస్యలపై అను నిత్యం అధికారులతో అందుబాటులో ఉండి గ్రామాన్ని అభివృద్ధి పథకంలో నడిపించే బాధ్యత తనపై వేసుకున్నారు. నిరుపేదలకు అండగా నిలిచి అభాగ్యులకు ఆదుకున్న అపర చాణక్యుడు. గ్రామంలో నిరుపేదలుగా ఉన్న వారికి నేనున్నానంటూ ఏ ఆపద వచ్చిన ఇంటికి పెద్ద కొడుకు లాగా మనసున్న మారాజు లాగా ఆదుకునే మనస్తత్వం కలిగిన తాజా మాజీ సర్పంచ్ బుద్ద స్వర్ణలత భాగ్యరాజ్ అని చెప్పుకోవచ్చు. నిరుపేద కుటుంబాల్లో ఆడపిల్లల పెండ్లి లు అయితే ఆడపడుచుల కుటుంబానికి పుస్తె మట్టెలు తన వంతు సహాయంగా ఆర్థిక సాయం అందజేశారు. అంతే గాకుండా మరణించిన వారికీ ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచి ఆదుకున్న మాస్. గ్రామంలో నిరుపేద కుటుంబంలో ఎవరైనా చనిపోతే వారి కుటుంబానికి దశదిన కర్మకు 50 కేజీల బియ్యం తో పాటు రెండు వేలు రూపాయల ఆర్థిక సాయం ఎందరికో అందజేసిన ఘనత భాగ్యరాజ్ దంపతులకు దక్కింది. ఎవరైనా హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వారికి కూడా తనకు తోచినంత సహాయం అందించేవారు. మెదక్ జిల్లా ఉత్తమ సర్పంచిగా అవార్డు అందుకొని ఉత్తమ సేవకునిగా నిలిచిన దాన గుణం కలిగిన దాన కర్ణుడు మన స్వర్ణలత భాగ్య రాజు. గ్రామ సర్పంచ్ గా ఐదు సంవత్సరాలు గ్రామంలో చేసిన అభివృద్ధి పనులను గుర్తించిన అధికారులు ప్రజలకు సేవ చేసిన బుద్ద స్వర్ణలత భాగ్యరాజ్ మెదక్ జిల్లాలోని ఉత్తమ సర్పంచిగా ప్రజల ఆశీర్వాదాలతో ఉత్తమ అవార్డు అందుకున్నారు. ప్రజల ఆశీర్వాదాలతోనే అభివృద్ధి పనులు చేశాడూ తన పై నమ్మకంతో సర్పంచిగా గెలిపించిన చందాయిపేట గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బుద్ద స్వర్ణలత భాగ్యరాజ్ మాట్లాడుతూ 13-3-25 గురువారం రోజున 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వివాహ వార్షికోత్సవ సందర్భంగా పెళ్లి రోజు శుభ్యాంక్షలు తెలిపిన గ్రామ ప్రజలకు అధికారులకు ధన్యవాదములు తెలిపారు. గ్రామ ప్రజల ఆశీర్వాదాలతో ఇటువంటి పెళ్లి రోజులు ఇంకెన్నో జరుపుకోవాలని, నేను చేసిన సేవలను గ్రామ ప్రజలు గుర్తించి ఆశీర్వదించాలని , ఇకముందు జరగబోయే పనుల్లో ఉన్నత పదవులు సాధించాలని, అలాగే నాపై గ్రామ ప్రజల ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉండాలని మనసారా కోరుకుంటున్నానని అన్నారు. బుద్ద స్వర్ణలత భాగ్యరాజ్ దంపతులకు గ్రామ ప్రజలు, మహిళలు, అక్క చెల్లెలు, అన్నదమ్ములు, యువకులు, యువజన సంఘాల నాయకులు, అధికారులు, అనాధికారులు, రాజకీయ నాయకులు ప్రతి ఒక్కరు బుద్ద స్వర్ణలత భాగ్యరాజ్ దంపతులకు నిండు నూరేళ్ల సుఖసంతోషాలతో ఉండాలని, ఇటువంటి పెళ్లి రోజులు ఇంకెన్నో జరుపుకోవాలని అక్షాసిస్తూ పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలే కాకుండా చెగుంట మండలం లోని పలు గ్రామాల్లో తోచిన ఆర్థిక సహాయం, బియ్యం, కిరాణ సామాను అందజేసి అండగా నిలిచిన స్వర్ణలత భాగ్యరాజు చేసిన సేవలకు అపూర్వ స్పందన లభించి యువ దంపతులను అభినందించి ఆశీర్వదించారు.

# శ్రీ తిమ్మప్ప స్వామిదేవాలయం దర్శించుకున్న బ్యాంక్ అధికారి.

గద్వాలజిల్లా ప్రతినిధి మార్చి 12( ప్రజా గొంతుక):




గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఆది శిలా క్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ అధికారి సత్యనారాయణ సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు దేవాలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికి గోత్రనామాలతో అర్చనలునిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ఈవో సత్య చంద్రారెడ్డి, పట్వారి అరవిందరావు వారికి దేవాలయ విశిష్టతను వివరించి స్వామివారి శేష వస్త్రం చరిత్ర పుస్తకాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్గంగాధరం, ఎల్డిఎం అయ్యప్ రెడ్డి, రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి నాగరాజు, చంద్రశేఖర రావు, నరేందర్, పద్మా రెడ్డి, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# మూడో రోజు చేరుకున్న రిలే నిరసన దీక్ష

-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

-ఎస్సీరిజర్వేషన్ల వర్గీకరణను అమలుచేయుటకై ఈరోజుఅసెంబ్లీలో మాట్లాడవలసిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిడిమాండ్చేస్తున్నాం

-ఈసంపల్లి రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు వరంగల్ మండల ఇన్చార్జి

-ముఖ్యఅతిథిగా బిర్రు మహేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జి

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(నవీన్):వరంగల్ జిల్లా కేంద్రం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎదురుగా మహాజననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు మూడో రోజుకు చేరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమం ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వరంగల్ మండల ఇన్చార్జ్ ఈసంపల్లి రాజు మాదిగ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు ఎమ్మార్పీఎస్ ఎంఎస్ పి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ.....తెలంగాణ రాష్ట్రంలో ఈరోజు నుండి జరుగు అసెంబ్లీ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి జస్టిస్ షమీమ్ అక్తర్ ఇచ్చిన నివేదికలో ప్రకారం 15 లక్షలు ఉన్న మాలలకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించినప్పుడు 32 లక్షల పైగా ఉన్న మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ జనాభా తామాషా వర్గీకరణ చేయాలని వర్గీకరణ బిల్లు పెట్టేంత వరకు పోరాటం ఆగదని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.వర్గీకరణ బిల్లు పెట్టేంతవరకు దీక్షలను కొనసాగిస్తామని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు గంగారపు మల్లన్న మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి మామునూరు అనిల్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల కో కన్వీనర్ మాదాసి సుధాకర్ మాదిగ,ఎంఈఎఫ్ జిల్లా నాయకులు జన్మ శ్రీనివాస్ మాదిగ,జన్ను ఆనంద్ మాదిగ,నమిండ్ల సంపత్ మాదిగ,నక్క రాజు మాదిగ,ఎంఎస్పి మండల సీనియర్ నాయకులు బిర్రు కొమురయ్య మాదిగ,బండ చంద్రమౌళి మాదిగ,పోలేపాక చిన్న మాదిగ,చిట్యాల రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.







## రైతులకు అండగా నేనున్నానంటూ ఎమ్మెల్యే దొంతి

# హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి దుగ్గొండి మండలం బంధంపల్లి, లక్ష్మీపురం, కేశవపురం గ్రామలలో వరి మరియు మొక్కజొన్న పంటలు సాగునీరు అందక ఇబ్బందులు పడుతున్న రైతులకు అండగా డిబిఎం 38 మెయిన్ కెనాల్ నుండి 5%వా% సబ్ కెనాల్ లో తక్షణమే స్పందించి ,పూడికతీత పనులు చేయించిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ చెన్నూరి కిరణ్ రెడ్డి , డి ఈ ఏ ఈ సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో మూడు గ్రామాల రైతులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# శ్రీనివాసరావు గురూజీ(శ్రీ పరివార్ ఫౌండర్) జన్మదినోత్సవం సందర్భంగా బ్లడ్ డొనేషన్ క్యాంపు

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట శ్రీ గురుభ్యో నమః పరమ పూజ్య శ్రీ డా.ఎం. శ్రీనివాసరావు గురూజీ(శ్రీ పరివార్ ఫౌండర్) జన్మదినోత్సవం సందర్భంగా నర్సంపేట శ్రీ పరివార్ ఆధ్వర్యంలో టీచర్స్, వాలంటీర్స్ మరియు సాధకులు బ్లడ్ డొనేషన్ క్యాంపును జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నర్సంపేటలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి లిప్రభుత్వ మెడికల్ కాలేజ్ నర్సంపేట ప్రిన్సిపాల్ మోహన్ దాస్ మరియు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నర్సంపేట, సూపరిండెంట్ డాక్టర్ కిషన్ హాజరై డోనర్స్ ని అభినందిస్తూ ప్రశంసా పత్రాలను అందించడం జరిగింది. 15 యూనిట్లు బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది.శ్రీ పరివార్ ఆధ్యాత్మిక సేవా సంస్థగత 25 సంవత్సరాలుగా యోగా వ్యక్తిత్వ వికాస తరగతులునిర్వహించడం జరుగుతుంది. అలాగే లివివిధ సేవా కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరుగుతుంది. దానిలో భాగంగానే ఈ కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీ పరివార్ టీచర్ నర్సంపేట ఇంచార్జ్ సదానందం బాపూజీ, శ్రీ పరివార్ ఆఫీస్ మేనేజర్ వంశీకృష్ణ బాపూజీ, ట్రైనీ టీచర్ నరేంద్రచారి బాపూజీ, వాలంటీర్స్ నరేష్, రోజా, యాకాంబరం, రణదీష్, మహేష్, వేణు, భాస్కర్, అశోక్, రాజు మరియు రాంరాజ్ లు పాల్గొనడం జరిగింది.



# సజ్జన్ సమాజ్ ఇంటర్నేషనల్ సంస్థవారి ఆధ్వర్యంలోఘనంగా మహిళా దినోత్సవ


ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుసజ్జన్ సమాజ్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మధిర ఎస్సీ కాలనీలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు (గ్రేడ్ 2 హెచ్ఎం) శ్రీమతి నండూరి విజయ శ్రీ మరియు 11వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి మాధురి కి ఘనంగా సన్మానం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానవక్త సజ్జన సమాజ్ ఇంటర్నేషనల్ సలహాదారు. షేక్ జానీ ( నైస్ టైలర్ ) మాట్లాడుతూ స్త్రీ సాధికారిక కొరకు సమానత్వం కొరకు ప్రజలందరు పాటుపడాలని పిలుపునిచ్చారు. స్త్రీలను చులకనగా చూడకూడదని స్త్రీలు బానిసలు కాదని ఆట వస్తువులు అసలే కాదని తెలియజేస్తూ విద్యార్థినీ విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన చదువు అవసరమని, విద్యార్థులు చదువు యొక్క ప్రాముఖ్యతను తల్లిదండ్రుల యొక్క గొప్పతనాన్ని తెలుసుకోవాలని సూచనలను ఇచ్చారు. రాజ్యాంగం స్త్రీలకు కల్పించిన హక్కులు మరియు ధార్మిక గ్రంథాలు అయినటువంటి వేదాలు, ఉపనిషత్తులు బైబిల్ ఖురాన్ గ్రంథాలలో స్త్రీ యొక్క ఔన్నత్యాన్ని చూపే పలు వాక్యాలను పారాయణం చేయడంతో పాటు పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అంటూ దాని కృషికి అందరూ పాటుపడాలని చెప్పారు. కార్యక్రమంలో సజ్జన్ సమాజ్ ఇంటర్నేషనల్ సాంస్కృతిక కళాకారుల విభాగము షేక్ హనీప్ మహిళల యొక్క గొప్పతనాన్ని అపురూపమైనదమ్మ ఆడజన్మ మగువా మగువా లోకానికి తెలుసా నీ విలువ అంటూ పాటల ద్వారా స్త్రీ జాతిని కొనియాడారు.లంకా కొండయ్య సజ్జన్ సమాజ్ ఇంటర్నేషనల్ యొక్క టైటిల్ సాంగ్ ను పర్యావరణ పరిరక్షణ గేయాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ముక్తకంఠంతో నేటి సమాజానికి సజ్జన్ సమాజ్ చాలా అవసరమై ఉన్నదని దీని సిద్ధాంతాలు భావాలు కులమతాలకు వర్గ భేదాలకు అతీతంగా ఉండి అంకితభావంతో కృషి చేస్తుందని సజ్జన్ సమాజ్ ఇంటర్నేషనల్ వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో సజ్జన్ సమాజ్ ఇంటర్నేషనల్ బాధ్యులు: వి.రవికుమార్ కె.దశరథ్ ఆర్.కృష్ణ పి.చందు పి.అనూష వి.సునీత యస్.లావణ్య వి.మహిమ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రజా నాయకుడు చింతల కర్ణాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 12:

తెలంగాణ ఉద్యమకారుడు అనునిత్యం ప్రజల సేవకై తపించే మంచి మనసున్న చింతల కర్ణాకర్ రెడ్డి అన్నా అంటే నేనున్నా అని వెనక అడుగు వేయకుండా నిత్యం ప్రజల శ్రేయస్సు కొరకు ఆలోచన చేసే మంచి మనసున్న నాయకుడు మెదక్ జిల్లా శివంపేట మండలం కొంతాన్ పల్లి గ్రామం ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకుడు చింతల కర్ణాకర్ రెడ్డి అన్నగారి జన్మదిన వేడుకలు గ్రామంలో అంగరంగ వైభవంగా పార్టీ నాయకులు,కార్యకర్తలు,యువకుల మధ్యలో పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది.



# నూతన దంపతులను ఆశీర్వదించిన బిజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, రాణా ప్రతాప్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట

నర్సంపేట పట్టణం సిటిజెన్స్ క్లబ్ లో జరగిన లిమాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ చెందిన అశ్విని-రాకేష్ మరియు గీతిక-గణేష్ గార్ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో బిజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, జిల్లా యువ మోర్చ నాయకులు అచ్చ దయాకర్, జూలూరి మనీష్ గౌడ్, ఎర్ర రాజు, బాణోత్ రాజేందర్, బాణోత్ రమేష్, సన్నిహితులు సైపా సురేష్, బాధం రంజిత్, రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, పొదిల్ల రాంచందర్, సామల ప్రవీణ్, పార్టీ నాయకులు, సన్నిహితులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# యూనియన్ బ్యాంక్ నూతన భవనం ప్రారంభం.

గద్వాల జిల్లా ప్రతినిధి( ప్రజా గొంతుక): గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన భవనాన్ని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సంఘ సభ్యులకు రూ .1 కోటి10 లక్షల చెక్కును అందజేశారు.అనంతరం వారు శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయం సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి దేవాలయంలో అర్చన నిర్వహించి స్వామి వారి శేష వస్త్రం బహుకరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ గంగాధరం, ఎల్ డి ఎం అయ్యప్ రెడ్డి, స్టాఫ్ నాగేంద్రబాబు శివశంకర్ ఆశన్న అచ్యుత్ పరశురాముడు రఘు ఉద్యోగి నాగరాజు, పట్వారి అరవిందరావు, దీరెంద్ర దాస్, చంద్రశేఖర రావు తదితరులు పాల్గొన్నారు

## బైపాస్ రోడ్డు పనులను పరిశీలించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా పలు అభివృద్ధి పథకాలకు శ్రీకారం చుట్టిన మధిర నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క ఆత్కూరు నుండి మధిర పట్టణం వరకు కుంట బీడు బైపాస్ రోడ్డు ను తారు రోడ్డుగా వేయుటకు ఒక కోటి 20 లక్షల రూపాయలు మంజూరు చేయటం జరిగింది. బైపాస్ రోడ్డుకు తారు వేయడం జరుగుతుంది మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరాంశెట్టి కిషోర్ కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు దారా బాలరాజు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొల్లెపోగు సత్య నందం బెజ్జం జయప్రకాష్ మల్లా లక్ష్మణరావు శివయ్య. సుఖ భోగి రవీందర్ బెజ్జం వంశీ పల్లెమల వెంకటరత్నం . ఖమ్మం పాటి బుల్లయ్య అంకె దాసు ఖమ్మం పాటి జయమ్మ దార ఉషారాణి పి ప్రశాంతి నల్లపు సీతామహాలక్ష్మి నిర్మలపల్లి తెరిసా విమల తదితరులు తారు రోడ్డు పనులను పరిశీలించారు.

## గోటితో కోటి తలంబ్రాల తో నగర సంకీర్తన

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం రఘు థియేటర్ రోడ్ లో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహెూత్సవానికి గోటితో కోటి తలంబ్రాలు పోలీస్ స్టేషన్ దగ్గర ఉన్న ముత్యాలఅమ్మవారి ఆలయం నుంచి నామ కీర్తనలతో భజనలతో నగర సంకీర్తన చేసుకుంటూ మన పాత చర్ల శ్రీ సీతారామ లక్ష్మణ భక్తాంజనేయ స్వామి వారి సన్నిధికి భక్తులు అందరూ కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల వెంకటేశ్వర్లు. గోరంట్ల శ్రీను. శేశెట్టి మంజుల. సూరంపూడి సూర్య కుమారి. తోట భారతి. రిపోర్టర్ రాధిక. కుక్కడపు రాధిక. వరలక్ష్మి. రాజ్యలక్ష్మి. శకుంతల. మంగమ్మ తదితర భక్తులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించినకాంగ్రెస్‌నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



నర్సంపేట మండలం గురజాల గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు అల్లి అనిల్ – అనన్య గార్ల వివాహ మహెూత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన దుగ్గొండి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్ రెడ్డి, చెన్నారావుపేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దెన రమేష్ , తప్పెట రమేష్, నల్లబెల్లి మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, నర్సంపేట మండల నాయకులు గురజాల గ్రామ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు గజ్జి రాజు,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొదిల నరేష్, చెన్నారావుపేట్ మండల్ కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ హరీష్,దుగ్గొండి మండలం కాంగ్రెస్ నాయకులు అమ్మ రోహిత్, కొలుగూరి కరుణాకర్, యూత్ కాంగ్రెస్ నాయకులు వంశీ,తప్పేట అఖిల్, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పి న పాక మండలం తెలంగాణ జన సమితి పార్టీ మండల అధ్యక్షులుగా బత్తుల వెంకటేశ్వర్ రెడ్డిని నియామకం.

ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల శ్రీనివాసరావు.



పి న పా క మండలం ఈ బయ్యారం గ్రామానికి చెందిన తెలంగాణ జన సమితి పార్టీ మండల నాయకులు బత్తుల వెంకటేశ్వర్ రెడ్డి గారిని పి నపాక మండల నూతన తెలంగాణ జన సమితి పార్టీ మండల అధ్యక్షుడుగా బుధవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో తెలంగాణ సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం గారి ఆదేశాల మేరకు పార్టీ జిల్లా అధ్యక్షులు బి దేవదానం గారి ఆధ్వర్యంలో వారిచేతలమీదుగా నియమిస్తూ పత్రాన్ని అందించడం జరిగింది ఈ%శ్రీ% సందర్భంగా పి న పాక మండల తెలంగాణ జన సమితి నూతన మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ నన్ను పిన పాక మండల అధ్యక్షులుగా తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ శ్రీ కోదండరాం గారి ఆదేశాల మేరకు పార్టీ జిల్లా అధ్యక్షులు డి దేవదానం పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ పగడాల కరుణాకర్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో నియమించడం జరిగింది పార్టీలో నన్ను గుర్తించిన అవకాశం ఇచ్చినందుకు వారికి వారి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు పార్టీలో క్రమము తప్పకుండా కృషి చేసి పార్టీ బలోపేతం చేయడానికి ఆయన తెలియజేశారు మండలంలో ఎదుర్కొంటున్న సమస్యలను పార్టీ రాష్ట్ర వ్యవసాయ కా అధ్యక్షులు శ్రీ ప్రొఫెసర్ కోదండరాం గారి దృష్టికి తీసుకువెళ్లి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనిమల రేవంత్ రెడ్డి గారిని సమస్యలను పరిష్కరించడం కోసం కృషి చేస్తామన్నారు త్వరలోనే ప్రొఫెసర్ కోదండరాం గారిని కలవనున్నట్లు ఆయన తెలిపారు..



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 12:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, పొతులబొగుడ గ్రామంలో ఇటీవల బిఆర్ఎస్ నాయకులు చాకలి శేఖర్ పెద్దమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న అపద్బాంధవుడు ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా అలాగే వారి సొంత నిధులనుండి 5000 వేల రూపాయలు ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పత్రాల ప్రశాంత్ గౌడ్ ,మల్కాని నాగరాజు గౌడ్ ,చింతల శివకుమార్ ,మంద అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల నియోజకవర్గం రైతులకు 200 ట్రాన్స్ఫార్మర్స్ ను పంపిణీ చేసి న ఎమ్మెల్యే.

**గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 12( ప్రజా గొంతుక):**



గద్వాల నియోజకవర్గం సంబంధించిన ట్రాన్స్ఫార్మర్ పంపిణీ ధరూర్ మండల కేంద్రము సబ్ స్టేషన్ దగ్గర రైతులకు సంబంధించిన ట్రాన్స్ఫార్మర్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి హాజరయ్యారు. గద్వాల నియోజకవర్గం సంబంధించిన 200 ట్రాన్స్ఫార్మర్స్, ప్రొసీడింగ్ పత్రాలను రైతులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించడం జరిగినది. ఎమ్మెల్యే గారికి అధికారులు పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. గద్వాల నియోజకవర్గం లో 7 గ్రామాలలో నూతన సబ్ స్టేషన్లు మంజూరు కావడం జరిగింది అని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ...గతంలో గద్వాల ప్రాంతంలో రైతులనుపట్టించుకున్న పాపాన పోలేదు రైతులు కరెంటు కోసం ఎన్నో ఇబ్బందులు పడేవారు కరెంటు లేక సరైన పంటలు లేక అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకునేవారు. గతంలో పాలించిన నాయకులు గ్రామాలలో సరిగా విద్యుత్ లేక చాలా మంది రైతులుఇబ్బందులను పడేవారు రైతులైతే పంట పొలాల పండగక సరైన నీళ్లు వసతి లేక ఎన్నో ఇబ్బందులు పడి ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లేవాళ్లు అని పేర్కొన్నారు. నేను ఎమ్మెల్యేగా గెలిచి నప్పటి నుండి ఈ ప్రాంతంలోని రైతుల యొక్క కష్టాలను తీర్చాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ముఖ్యంగా తాగునీరు ,విద్యుత్తు వంటి సమస్యలతో ఎంతోమంది రైతులు ఇబ్బంది పడుతున్నారని విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గంలో 200 కోట్లతో రూపాయలు దాదాపుగా 500 పైగా ట్రాన్స్ఫారం లో, పంపిణీ చేయడం జరిగింది. సబ్ స్టేషన్లను ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా ప్రతి మండలంలో ట్రాన్స్ఫారంలు పంపిణీ చేయడం జరిగింది. రైతులకు నీటి సమస్యను విద్యుత్ సమస్యను లేకుండా కొంతమేరకు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం గారి, విద్యుత్ శాఖ మంత్రివర్యులు నేతృత్వంలో రైతులకు 24 గంటల కరెంటు రెండు పంటలకు చివరి ఆయకట్టు వరకు నీటిని అందజేయడం జరుగుతుంది. ఏప్రిల్ లో పదవ తేదీ వరకు ప్రతి ఒక్క రైతుకు చివరి ఆయకట్టు వరకు విడతల వారిగా నీటిని అందించే విధంగా నా వంతు కృషి చేస్తానని రైతులు ఎవరు కూడా అధైర్య పడకండి అని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గద్వాల నియోజకవర్గం ప్రజలకు కరెంట్ అందజేస్తూ త్వరలోనే కొన్ని గ్రామాలకు సబ్ స్టేషన్లు మంజూరు కావడం జరిగింది. త్వరలోనే వాటిని కూడా సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి చేసుకొని గ్రామాలలో లో వోల్టేజ్ సమస్యలను లేకుండా చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ప్రస్తుతం సమాజంలో కరెంటు లేకపోతే ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితి ఉంటుంది. కాబట్టి ప్రతి ఒక్కరు సమన్వయంతో విద్యుత్తును ఉపయోగించుకోవాలని కోరారు. విద్యుత్ అధికారులకు శ్రమకు విలువ కట్టలేదని ఏ ఒక్క చిన్నగా విలువైన వ్యాపార సంస్థ అయిన పెద్ద ఇండస్ట్రీ అయిన ప్రతిదానికి కరెంటు ఉండాల్సిందే కాబట్టి కరెంటు అధికారులు అనునిత్యం పనిచేయడం జరుగుతుంది కొన్ని సందర్భాలలో కరెంటు పోవడంతో ప్రజలు అధికారులను ప్రజాప్రతిని తప్పుగా అర్థం చేసుకుంటారు. వారి సమస్యలను అర్థం చేసుకొని వారికి సహకరించాలనికోరారు. భవిష్యత్తులో గద్వాల నియోజకవర్గంలో ఏ ఈ గ్రామంలో కూడా లో వోల్టేజ్ కరెంటు లేకుండా చూసే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మరికొన్ని గ్రామాలకు సబ్ స్టేషన్లు ట్రాన్స్ఫారం లో తీసుకువచ్చే విధంగా నా సాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కొరకు మీ అందరి ఆశీస్సులతో మరొక్కసారి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించినందు కు నియోజకవర్గ ప్రజలందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసిలు పద్మా వెంకటేశ్వర్ రెడ్డి, రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మాజీ సర్పంచ్లు,నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, ఉరుకుందు, మహబూబ్, నవీన్ రెడ్డి, శ్రీరాములు, కురుమన్న, వీరన్న గౌడ్, నాగన్న, గోపి, మొయినుద్దీన్, యువ నాయకులు పురుషోత్తం రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన టిఆర్ఎస్ పార్టీ నాయకుల ముందస్తు అరెస్టు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)నాగార్జున సాగర్ నియోజక వర్గం: మార్చి:12



అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన టిఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్టుచేసి నాగార్జున సాగర్ పోలీస్ స్టేషన్లో బైండోవర్ చేయడం జరిగింది ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ హీరే కార్ రమేష్ జి మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు ఎవరు మాట్లాడిన పోలీసులకు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్ట్ చేయిస్తుందని మండిపడ్డారు మీరు ఎంతమందికి అరెస్టులుచేసినా రాబోయే రోజుల్లోబీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రమేష్ జి తో పాటు మాజీ ప్రధాన కార్యదర్శి సభావాత్ చంద్రమౌళినాయక్ మాజీ పట్టణ అధ్యక్షులు సల్లోజు శేఖరా చారి మాజీ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు పిట్ట సైదులు తదితరులు అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు

# బోనకల్ మండలంలో రెండవ రోజు చేరుకున్న ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్ష...

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



బోనకల్ మండలం కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట రెండవ రోజు రిలే నిరాహార దీక్షలను దీక్షా శిబిరంలో కూర్చున్న నాయకులకు కార్యకర్తలకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి గౌరవ అధ్యక్షులు తోటపల్లి సాల్మన్ రావు మాదిగ పూలమాలలు వేసి రిలే నిరాహార దీక్షను ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఈ రిలే నిరసన దీక్షను ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చిలక నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ జీవోకు చట్టబద్ధత కల్పించి ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డాక్టర్ షమీ అత్తర్ ఇచ్చిన నివేదికను కులాల కూర్పులో లోపాలను సరిచేసి ఒకటి,రెండు,మూడు గ్రూపులుగా కాకుండా ఏబిసిడిలు గా వర్గీకరణ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నమాట ప్రకారం గ్రూప్1 గ్రూప్2 గ్రూప్3 నియమకాల ఫలితాలను ప్రకటించటం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటకు కట్టుబడి లేకపోవడం తీవ్రంగా ఖండిస్తూ ఈ రిలే నిరాహార దీక్షను చేయడం జరుగుతుంది. అదేవిధంగా జరగబోయే మంత్రివర్గ విస్తరణలో మాదిగ సామాజిక వర్గానికి ప్రత్యేకించి రెండు మంత్రి పదవులు ఇయ్యాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఈనెల 10 వ తేదీ నుండి అన్ని మండల కేంద్రాల్లో రిలే నిరాహార దీక్షలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి కోట హనుమంతరావు మాదిగ జిల్లా నాయకులు తాటికొండ వెంకటరత్నం మాదిగ ఎం ఎస్ పి బోనకల్ మండల అధ్యక్షులు తోటపల్లి చిన్న సైదులు మాదిగ ఎమ్మార్పీఎస్ బోనకల్ మండల అధ్యక్షులు బలవంతపు నరసింహారావు (భీమ్) మాదిగ, జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మర్రి కంటి గంగాధర్ మాదిగ, ఎం ఎస్ పి మాజీ బోనకల్ మండల అధ్యక్షులు కంచర్ల ప్రభాకర్ రావు మాదిగ, బోనకల్ మండల అధికారి ప్రతినిధి మాగి ముఖేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ బోనకల్ మండల ప్రధాన కార్యదర్శి తాలూరి ప్రకాశం మాదిగ ఎమ్మార్పీఎస్ బోనకల్ మండల మాజీ అధ్యక్షులు మంద ఏసు మాదిగ మరియు తదితరులు పాల్గొన్నారు.

# శంశిగూడ నారాయణ హై స్కూల్ లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

-ప్రిన్సిపల్ వసుప్రద ప్రజా గొంతుక హైదరాబాద్




నారాయణ హై స్కూల్ శంశిగూడ లో జరిగిన స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ లో నేటి బాల బాలికలే రేపటి పౌరులు..ప్రతి విద్యార్థి కి చిన్నతనం నుండే సొంతంగా ఆలోచించి అదే ఆలోచన ముందుకు వెళ్లే విధంగా తీర్చిదిద్దాలని పాఠశాల యాజమాన్యం పేర్కొన్నారు.స్టూడెంట్స్ లెడ్ కాన్ఫరెన్స్ అనే నూతన వరవడికి శ్రీకారం చుడుతూ తమ పాఠశాల విద్యార్థులకు ఏ ఏ రంగాలలో వారికి ఆసక్తి ఉంది అనే విషయాన్ని గ్రహించి అదే రంగానికి సంబంధించి విద్యార్థులను ముందుకు ప్రోత్సహించే విధంగా పాఠశాల యాజమాన్యం సదస్సు నిర్వహించి అందులో విద్యార్థుల తల్లిదండ్రులను సైతం భాగస్వాములను చేయడంతో పిల్లలు ఇలా చదువుతున్నారు అని తెలుసుకోవడానికి తల్లిదండ్రులకు ఈ ప్రోగ్రాం వల్ల ఎంతో తెలుస్తుంది అనడంలో సందేహమేమీ లేదు ఇలాంటి ప్రోగ్రాంలో నారాయణ స్కూల్ ఇంకా ఎన్నో జరపాలని తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. తల్లిదండ్రులకు సైతం ఈ విధంగా ఏర్పాటు చేయడంలో తల్లిదండ్రులు పిల్లలు ఎంతగానో సంతోషించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కెపిహెచ్బి జోన్ ఏజీఎం వైజయంతి, ఈ కిడ్స్ ఆర్ అండ్ డి అబేధా, కోఆర్డినేషన్ సోనియా, ప్రిన్సిపల్ వసుప్రద, వైస్ ప్రిన్సిపల్ సుజాత తదితర స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సేవకై స్ట్రెంత్ ఫౌండేషన్ నిర్మాణం

స్ట్రెంత్ ఫౌండేషన్ ఫౌండర్ %ం% చైర్మన్ యర్ర నరేష్
హైదరాబాద్.మార్చి12 ప్రజా గొంతుక డెస్క్.




స్ట్రెంత్ ఫౌండేషన్ ను నిర్మితమైందని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు యర్ర నరేష్ అన్నారు. బుధవారం హైదరాబాద్ లో యూసుఫ్ గూడా ఫస్ట్ బెటాలియన్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ నోముల నర్సయ్య కార్యాలయం లో స్ట్రెంత్ ఫౌండేషన్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్ట్రెంత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు యర్ర నరేష్ మాట్లాడుతూ నిస్సహాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు సేవ చేయాలన్న తపనతో స్ట్రెంత్ ఫౌండేషన్ ని స్థాపించడం జరిగిందన్నారు. సేవ చేయడానికి తమ సంస్థ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందన్నారు. శోభనాద్రిపురం చుట్టు పక్కల ప్రాంతంలోని విద్యార్థులకు, నిరుపేదలకు అన్ని విధాలుగా అండగా నిలవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. విద్యార్థులు కష్టపడే తత్వాన్ని అలవర్చుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్ట్రెంత్ ఫౌండేషన్ జాయింట్ సెక్రెటరీ జంగిలి నాగరాజు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేసిన- ఎన్ సీ ఎం ఫౌండేషన్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్::హాలియా :మార్చి:12




నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా..జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని 8 ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు వార్షిక పరీక్షలకు హాజరవుతున్న సందర్భంలో ఎన్సీఎం ఫౌండేషన్ చైర్మన్ నల్లగొండ ఆంజనేయులు 200మంది విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందజేసినారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ నల్లగొండ ఆంజనేయులు మాట్లాడుతూ చదువు విలువని తెలియజేస్తూ భవిష్యత్ తరాలలో ఉన్నత ఉద్యోగాలు సాధించేలా ప్రయత్నం చేయాలని అలాగే అందరూ కూడా పరీక్షల్లో అధిక శాతం ఉత్తీర్ణత చెందాలని ఆకాంక్షించారు. ఇంతటి మంచి కార్యక్రమాన్ని చేపట్టినందుకుగాను ఎన్ సి ఎం ఫౌండేషన్ చైర్మన్ ని మండల ఎంఈఓ కృష్ణ మూర్తి ,మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఎన్.సి.యం ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు శాలువాతో సన్మానించారు . ఈ కార్యక్రమంలో ఎన్సిఎం ఫౌండేషన్ సభ్యులు చెన్నం రమేష్ బాబు, సంకటి వెంకటేశ్వర్లు, కే వెంకటరెడ్డి, కోట్ల మధు,నల్గొండ అనిల్, శివ, సాయి, క్రాంతి, కాజా, రాజేష్ పాల్గొన్నారు. మరియు ఈ కార్యక్రమంలో మండల స్థాయి పాఠశాల యజమాన్యం శైలజ, సాజిద్ అలీ,షరీఫ్, ప్రశాంత్, నారాయణరెడ్డి, శ్రీనివాస్, రవి, శ్రీనివాస్ హాలియా హై స్కూల్ ఉపాధ్యాయులు కూడా ఈ ఒక కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# మాదిగలకు ద్రోహం చేస్తున్న రేవంత్ రెడ్డి

మాజీ సర్పంచ్ రేణిగుంట్ల సదయ్య ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మార్చి 12 :



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరాహార రెండో రోజు దీక్ష లో మాందారి పేట మాజీ సర్పంచ్ రేణిగుంట్ల సదయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా సదయ్య మాట్లాడుతూ అసమర్ధ పాలకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగల నోటికాడి కూడును మాలల ఒత్తిడికి తలకి దోచిపెడుతూ మాదిలకు తీరని ద్రోహం చేస్తున్నాడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని పుట్టగతులు లేకుండా చేయడమే మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఇకనైనానా ముఖ్యమంత్రి మేలుకొని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ప్రతి ఉద్యోగంలో వర్గీకరణ దళితులకు న్యాయం చేసే విధంగా ముందుకు రాకపోతే కాంగ్రెస్ పార్టీ మీద మాదిగల యుద్ధం మొదలవుతుందని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాము అని తెలిపారు ఈ దీక్షలో ముక్కెర ముఖేష్, దైనంపెల్లి సదానందం, మారపల్లి మోహన్, కోమ్ముల పరమేష్, గజ్జి సదయ్య, గాదే ఉన్న రాజేందర్, ఉదయం సాంబరాజు, కొమ్ముల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతోవ్యక్తి ఆత్మహత్య..

ప్రజాగొంతుక( పాపన్నపేట మార్చ్ 12)




కుటుంబ కలహాలతో విషం సేవించి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన అవుసుల రాములు (40) గోల్డ్ స్మిత్ గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గత కొన్ని నెలలుగా సంసార విషయంలో భార్య భర్తల మధ్య గొడవలు చోటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో భార్య సరళ పిల్లలను తీసుకొని నెల క్రితం పుట్టింటికి వెళ్ళిపోయింది. దీంతో అప్పటినుండి దిగులుగా ఉండేవాడు. బుధవారం ఉదయం గ్రామ ప్రధాన రోడ్డు పక్కన గుర్తుతెలియని విషం సేవించి కింద పడిపోయి ఉన్నాడు. అటుగా వెళ్లిన స్థానికులు గమనించి కుటుంబీకులకు, పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించి మృతుడి తమ్ముడు లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# బహదూర్ పల్లి లో ప్రభుత్వ భూమికి రెక్కలు.

ఎమ్మార్వో కి వినతి పత్రం అందించిన టీ పీసీసీ సీనియర్ నాయకులు ఉప్పల సంతోష్ కుమార్ గుప్తా.
కొంపల్లి. ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 12:




మేడ్చల్ జిల్లా. గండిమైసమ్మ, దుండిగల్ ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం ఏమనగా ప్రభుత్వ భూమి యొక్క అక్రమ రిజిస్ట్రేషన్ మరియు ప్రభుత్వ భూములను దోచుకోవడం 200 కోట్ల కుంభకోణం గురించి, వివరాల్లోకి వెళితే బహదూర్ పల్లి గ్రామం గండి మైసమ్మ, దుండిగల్ మేడ్చల్ జిల్లా యందు యందు కొందరు భూ బకాసురులు 13 ఎకరాలు, వారి యొక్క సొంత బినామీల పేరు మీద సుమారు 200 కోట్ల భూమి కొందరు అవినీతి అధికారుల సహకారంతో వారి బినామీల పేర్లమీద రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఇలా చేసుకోవడమే కాక అదే భూమి మరల పెద్ద కన్స్ట్రక్షన్ కంపెనీలకు డెవలప్మెంట్ కు ఇస్తున్నారు. మా వద్ద ఈ ఒక్క సర్వే 13 ఎకరాల డాక్యుమెంట్లు బయటకు తీసినము. ఇలా వందల కోట్ల ప్రభుత్వ భూమిని దోచుకుంటూ మరల అవినీతి అధికారుల అండతో నాలా కన్వెన్షన్ కూడా చేయించి వందల కోట్లు ప్రభుత్వానికి నష్టం చేకూర్చుతున్నారు. కనుక మీరు మా వద్ద ఉన్న డాక్యుమెంట్లను పరిశీలించి యందు అక్రమాలకు గురి అయిన 13 ఎకరాలు తమ ఆధీనంలోకి తీసుకొని బౌండరీలు ఏర్పాటుచేసి, ప్రభుత్వ ఆస్తిని కాపాడి ఆ భూ బకాసురుల మీద క్రిమినల్ కేసులు బుక్ చేయగలరు. ఈ యొక్క భూ బకాసురులు ఇంకా మీ పరిధిలో అన్యక్రాంతం అయిన భూ వివరాలు త్వరలో స్వీకరించి మీకు సమర్పిస్తాము అని ఎమ్మార్వో గారికి తెలపడం జరిగింది.

# శాసనమండలిలో అడుగుపెట్టనున్న బలమైనగొంత

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన కృషి మరువలేనిది.జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు.తోటమల్ల రమణమూర్తి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అద్దంకి దయాకర్ కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం ద్వారా అణగారిన వర్గాల సమస్యలపై పోరాడడానికి బలమైన గొంతు శాసనమండలిలో అడుగుపెట్టనున్నదని జాతీయ మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటాలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు గాను ఎస్సీ కోట నుండి ఎమ్మెల్సీగా అద్దంకి దయాకర్ పేరును కాంగ్రెస్ పార్టీ ప్రకటించడం, సోమవారం ఆయన అసెంబ్లీలో నామినేషన్ వేసిన నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జాతీయ మాల మహానాడు కమిటీ జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ వెళ్ళి అద్దంకి దయాకర్ ను కలిసి అభినందించి తిరిగి వచ్చిన అనంతరం జిల్లా కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు.ఈ మేరకు బుధవారం కొత్తగూడెంలో జాతీయ మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షులు గుడివాడ రాము అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రమణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసుకుని ఒకరికొకరు తినిపించుకొని అభినందనలు తెలుపుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా అద్దంకి దయాకర్ పేరును ప్రకటించడం అభినందనీయమని అన్నారు. దశాబ్దాలపాటు అనేక ఉద్యమాలు చేసిన చరిత్ర కలిగి ఉన్న అద్దంకి దయాకర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన పోరాటం మరువలేనిదని అన్నారు. నిరంతరం అణగారిన వర్గాల సమస్యలపై పోరాడి తత్వం కలిగిన అద్దంకి దయాకర్ నియామకం ద్వారా అణగారిన వర్గాల బలమైన గొంతు చట్టసభల్లో అడుగుపెట్టనున్నదనే చర్చ అణగారిన వర్గాల్లో వ్యక్తమవుతున్నదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ విధేయతకు మారుపేరుగా నిలిచిన అద్దంకి దయాకర్ ను నియమించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్, నాయకులు జెట్టి మోహన్,జంజర్ల కృష్ణ జె కే ,మాజీ ఎంపీటీసీ కేడెం రాము, కాటం ఈశ్వరయ్య,బట్టు శ్రీను,గద్దం కృష్ణ,రామకృష్ణ,గునిగంటి కనకయ్య, వట్టి నారాయణ,బల్లెంజయరాజు, పురుషోత్తం,చుంచుపల్లి మండల అధ్యక్షులు తోకల పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.



# అమ్మానాన్న అనాధల ఆశ్రమం నందు ఉచిత వైద్య శిబిరం

ప్రజా గొంతుకన్యూస్/ చౌటుప్పల్

బౌంటీ యస్ ఏకో లైట్ కంపెనీ ఆధ్వర్యంలో సర్వేజనా ఫౌండేషన్ వారు బుధవారం రోజున అమ్మానాన్న అనాధల ఆశ్రమం నందు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎముకల వైద్య నిపుణులు రక్తపరీక్ష ఎక్స్రే కి సంబంధించిన వైద్యాన్ని ఆశ్రమంలో ఉన్న 600 మంది అభాగ్యులకు నడవలేని స్థితిలో ఉన్న వ్యక్తులకు అందించారు.సరియైన టెస్టులు చేసి తగిన మందు బిల్లలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని బౌంటి యస్ ఎకో లైట్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ వెంకట నాగరాజ్ బొబ్బ మరియు రామకృష్ణ బి నరేష్ సిహెచ్ మరియు సర్వేజనా ఫౌండేషన్ సిఓఓ ప్రవీణులు తమ విలువైన వైద్యం అందించారు.





# పలు కుటుంబాలను పరామర్శించిన వనమా రాఘవ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ కొత్తగూడెం పట్టణంలో విస్తృతంగా పర్యటించి ఈ మధ్యకాలంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కూరపాటి రవీందర్ తండ్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కోటిరెడ్డి భార్య. ఇడ్లీ బండి సత్యనారాయణ తల్లి  మరణించినారు.అని తెలిసి వారి కుటుంబాలను పరామర్శించి, ఓదార్చి, గుండె ధైర్యాన్ని ఇచ్చి  తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్.వనమా రాఘవ వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు కాసుల వెంకట్.రజాక్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, అంబుల వేణు, రుక్కుమేందర్ బండారి, వేముల ప్రసాద్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఆరిఫ్ ఖాన్, మాదా శ్రీరాములు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు దూడల కిరణ్, జానీ, కరాటే శ్రీనివాస్, బొందుగుల శ్రీధర్, బొమ్మిడి రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తాటి రామచంద్రం సేవాసమితి ఆధ్వర్యంలో చలివేంద్రం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు స్వర్గీయ తాటి రామచంద్రం జ్ఞాపకార్థం తాటి రామచంద్రం సేవా సమితి చైర్మన్ తాటి వెంకటేశం సహకారంతో రాజీవ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు చెరుకు లింగస్వామి గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం రోజున స్థానిక బస్ స్టేషన్ ఆవరణంలో చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగినది.వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని ప్రారంభించిన తాటి రామచంద్రం సేవా సమితి చైర్మన్ తాటి రామచంద్రం  మాట్లాడుతూ తాటి రామచంద్రం చేసిన సేవలను కొనసాగిస్తామని తెలిపారు. సేవా సమితి ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ప్రజలతో భాగస్వామ్యమై వారికి అండగా ఉంటామని పేర్కొన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు పాశం సంజయ్ బాబు తిరుపతి రవీందర్ ఆకుల ఇంద్రసేనారెడ్డి సుర్వి నరసింహ గౌడ్ రమేష్ గౌడ్ బొడిగే బాలకృష్ణ గౌడ్ ఎస్ కే జానీ బాబు సామకూర యాదయ్య ఊదరి నరసింహ దయాకర్ రెడ్డి పందుల రాజేష్ వెంకటేశం  రాముగౌడ్ మహమ్మద్ రఫీ పస్తం గంగరాములు గోపి యాదవ్ ముత్యాల గణేష్ చాంద్ పాషా బొంగు రమేష్ ఆవుల యేసు చామకూర రాజయ్య కంచర్ల జంగయ్య మాదాని గోపాల్ భక్తుల భద్రం దొనకొండ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బర్త్ డే సెలబ్రేషన్స్ చిన్ననాటి దోస్తులతో చేసుకోవడం ఆనందమయం- రామ రాజేష్ ఖన్నా

స్నేహమేరా జీవితం... స్నేహమేరా శాశ్వతంబర్త్ డే సెలబ్రేషన్స్ చేసుకున్న జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా  ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(నవీన్):

శాంతినికేతన్ హై స్కూల్ క్లాస్మేట్స్(బ్యాచ్ 2000-2001)చిన్న నాటి దోస్తుల తో కలిసి పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించానారు.కేక్ కటింగ్ సెర్మని,శాలువాతో సత్కరించి టపాసులు కాల్చి,మిత్రులు అందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం రామ రాజేష్ కన్నా మాట్లాడుతూ.....మా చిన్ననాటి స్నేహితులతో అందరం ఒకరినొకరు కలుసుకొని చిన్ననాటి స్మృతులు స్మరించుకుంటూ వాళ్ళ సంతోషాన్ని షేర్ చేసుకుంటూ ఒక వేదిక పై కలుసుకోవడం చాలా ప్రత్యేకంగా ఉందని తెలియజేశారు.దోస్తులతో కొంచెం సమయం గడపడం చాలా సంతోషంగా ఉందని జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శాంతినికేతన్ స్కూల్ ఫ్రెండ్స్ సందీప్,రేవతి,గోడిశాల నీలిమ,తరుణ్ కుమార్,జీ.సందీప్ కుమార్,కైలాష్ సోనీ,అర్చన,శిల్ప,శ్వేతా,సి.హెచ్.అర్చన,ఎన్.సందీప్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలు మందులు సరఫరా చేసిన డీలర్ పై చర్యలు తీసుకోవాలి.జీ.ఎస్.పి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని గొండ్వాన సంక్షేమ పరిషత్ బృందం బుధవారం నాడు నకిలీ మొక్కజొన్న బాండ్ విత్తనాలతో మోసపోయిన.తిప్పపురం,రాళ్లపురం,గిరెల్లి, చిన్నమిడిసీలేరు, శలమాల,ఉయ్యాలమడుగు, కొత్తూరు ఆ గ్రామాలకు సంబంధించిన రైతులను ఉయ్యాల మడుగు గ్రామంలో రైతులతో మాట్లాడారు,ఆదివాసి రైతులు వారికి జరిగిన మొక్కజొన్న బాండ్ పంట నష్టాన్ని, వివరిస్తూ లబోదిబోమన్నారు. దీనిపై సంఘ నాయకులు పాయం సత్యనారాయణ స్పందిస్తూ ఏజెన్సీలో పుట్టగొడుగుల్లా ఎలాంటి, అనుమతులు లేకుండా,నకిలీ విత్తనాలు మొక్కజొన్న బాండ్ పేరుతో అటవీ ప్రాంత ఆదివాసి రైతులకు ఒక ఎకరాకు మూడు టన్నులు దిగుమతి వస్తుందని చెప్పి టన్ను 36వేల రూపాయలు ఉంటుందని, అబద్ధపు ప్రచారం చేసి నకిలీ మొక్కజొన్న విత్తనాలు అంట కట్టేరని మండిపడ్డారు.ఆ ప్రాంత రైతులు మొత్తం మూడు నెలలు కాయ కష్టం చేసి, అధిక దిగుబడి వస్తుందని రైతన్న ఆశ తో పంట సాగు చేశారు తీరా చూస్తే ఆ పంటలో ఉన్న మొక్కజొన్నలు కనీసం కంకిలో గింజలు లేనటువంటి పరిస్థితి. దాపరించిందని అన్నారు.అటవీ ప్రాంత ఆదివాసి రైతులను నట్టేట ముంచిన డీలర్. పై క్రిమినల్ కేసు నమోదు చేయాలనీ. ఏజెన్సీలో అటవి ప్రాంతా ఆదివాసులను మోసం చేసే వారిపై వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే స్పందించి, విచారించి కఠిన చర్యలు తీసుకోవాలని, డీలర్.ఏజెంట్  నిర్వహిస్తున్న షాపుల పై తనిఖీలు జరిపి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నష్టపోయిన ఆదివాసి రైతులకు ఎకరాకు 65 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని,గొండ్వాన సంక్షేమ పరిషత్ డిమాండ్ చేస్తుంది. రైతులకు న్యాయం చేయని ఎడల గొండ్వాన సంక్షేమ పరిషత్ డిమాండ్ చేస్తుంది. రైతులకు న్యాయం చేయని ఎడల గొండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివాసులను ఐక్యం చేసుకొని, ఉద్యమిస్తామని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమం లో చర్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం. వరప్రసాద్.రైతులు.మడకం.జీవన్ వాసం.కన్నారావు.మడకం.రాజశేఖర్.శ్యామల.లక్ష్మణరావు,బాడిస, సర్వేశ్వరరావు,కుంజా.శ్రీను, శ్యామల.శేఖర్,వాసం.నాగేశ్వరావు, వాసం.వెంకటేష్ తదితర రైతులు పాల్గొన్నారు.

# మహేశ్వరం ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ఎమ్మార్పీఎస్ ధర్నా

మహేశ్వరం మండల కేంద్రంలో రెండో రోజుకు చేరిన ధర్నా ఎస్సీ వర్గీకరణ చట్ట భద్రత కల్పించాలని ఎమ్మార్పీఎస్ మాదిగల ధర్నా
ఎస్సీ వర్గీకరణ అమలు అయిన తర్వాత.... గ్రూప్1.2.3. జాబ్స్ విడుదల చేయాలని డిమాండ్ ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం ఎమ్మార్వో ఆఫీస్ ముందు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో రెండో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు మందకృష్ణ మాది ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించి మాదిగ మాదిగ ఉపకులాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ చేస్తానని అవసరమైతే ఇదివరకు ఇచ్చిన నియమాక ఫలితాలలో వర్గీకరణ అమలు చేస్తామని అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకొచ్చి మాదిగలకు న్యాయం చేస్తామని చెప్పి ఇప్పుడు వరీకరణ చేయకుండానే గ్రూప్ వన్ గ్రూప్ 1.2.3 ఎక్స్టెన్షన్ ఆఫీసర్ జాబ్స్ ఫలితాలు విడుదల చేయడం మాదిగ మాదిగ ఉపకులాల విద్యార్థులకు అన్యాయం చేయడమే అని ఆవేదం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గత గల ప్రశాంత్ మాదిగ ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండలం ఇన్చార్జి బక్కని రవి మాదిగ ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ, ఎంఎస్పి మహేశ్వర మండల అధ్యక్షులు ఎర్ర కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు జంగన్న మాదిగ, మండల అధికార ప్రతినిధి ఆదిరాల స్వామి మాదిగ తిరుమల కృష్ణ మాదిగ, ఎర్ర రాజు మాదిగ, ఎర్ర శేఖర్ మాదిగ, సుధాకర్ మాదిగ, రవీందర్ మాదిగ,ఎర్ర బాలాజ్ మాదిగ,నరసింహ మాదిగ, తదితరులు పాల్గొన్నారు

# గ్రూప్ వన్ ఉద్యోగానికి ఎంపికైనముడుసుశ్రీకాంత్.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు...



గుర్రంపోడు మండలం జిన్నాయి చింత గ్రామానికి చెందిన ముడుసు శ్రీకాంత్ ఇటీవల విడుదల చేసిన గ్రూప్ వన్ మెయిన్స్ ఫలితాల్లో 900 మార్కులకు 475 మార్కులు సాధించి డిప్యూటీ కలెక్టర్ స్థాయి ఉద్యోగానికి ఎంపికయ్యాడు. శ్రీకాంత్ 1 నుండి 5 తరగతి వరకు జిన్నాయిచింతలోని ప్రాథమిక పాఠశాలలో 6 నుండి 10వ తరగతి వరకు గుర్రంపోడు మండల కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాలలో, కొండమల్లేపల్లి శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో బీఎస్సీ డిగ్రీ, హైదరాబాదు నిజాం కాలేజీ నందు ఎమ్మెస్సీ కెమిస్ట్రీ పూర్తిచేసి తన ప్రతిభతో రైల్వే, ఫారెస్ట్ ఆఫీసర్, పంచాయతీ సెక్రటరీ ఉద్యోగాలకు ఎంపికై ప్రస్తుతం పంచాయతీ సెక్రటరీగా పనిచేస్తూ ఇటీవల విడుదలైన గ్రూప్ వన్ ఫలితాల్లో డిప్యూటీ కలెక్టర్ స్థాయి ఉద్యోగానికి ఎంపికయ్యాడు. చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయిన శ్రీకాంత్ పట్టుదలతో చదివి గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ గ్రూప్ వన్ ఉద్యోగానికి ఎంపికైన సందర్భంగా జిన్నాయిచింత గ్రామస్తులు, ఆయన స్నేహితులు,చిన్ననాటి ఉపాధ్యాయులు శ్రీకాంత్ ను అభినందించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. పాఠశాల స్థాయిలో గురువులు నేర్పిన క్రమశిక్షణాయుతమైన విద్యా బోధన వల్ల తాను జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగానని, తనకు చదువు నేర్పిన గురువులకు కలకాలం రుణపడి ఉంటానని తెలియజేశారు.

# స్వామినాథన్ కమిషన్ సిఫార్సులనుఅమలుచేయాలి

భాగం హేమంతరావు ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంతరావు పేర్కొన్నారు. మడుపల్లి సిపిఐ కార్యాలయంలో రైతు సంఘం మూడో మండల మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భాగం హేమంతరావు మాట్లాడుతూరోజురోజుకు పెరుగుతున్న పెట్టుబడులతో రైతులకు కనీస గిట్టుబాటు ధర అందకపోవడంతో నష్టాల్లో కూరుకుపోయి రైతు ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని రైతుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పోరాటాల ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని ఢిల్లీలో నిర్వహించిన రైతు పోరాటమే ఉదాహరణ అన్నారు నల్ల చట్టాలను అమలు చేయకుండా రైతుల పోరాటాల ద్వారా నిలిపివేయగలిగామని పేర్కొన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం రైతుల సంక్షేమం మరిచిపోవడం వల్లనే ఓడిపోయిందని రైతులను ప్రభుత్వాలు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగావ్యవహరిస్తున్నాయన్నారు రైతులు సంఘటితమై రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధంగా ఉండాలన్నారు వైరాలు నిర్వహించే రైతు సంఘం జిల్లా మహాసభలు జయప్రదం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దొండపాటి రమేష్ కొండపర్తి గోవిందరావు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు మందడపు రాణి మండల కార్యదర్శి ఓట్ల కొండలరావు జిల్లా సమితి సభ్యులు ఎంఏ రహీం పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీలను సక్రమంగా నిర్వహించాలి. సీపీఎం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )నాగార్జున సాగర్ నియోజక వర్గం: మార్చి:12





ప్రత్యేక అధికారుల పాలనలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని,సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, సీపీఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలోని రామ్ నగర్ కాలనీలో సిపిఎం ప్రజాపో రులో భాగంగా మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని సర్వేలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో అనేక వీధుల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు సక్రమంగా లేవని వారన్నారు. నల్లాల ద్వారా నీరు సక్రమంగా అందడం లేదని, పలు కాలనీలో డ్రైనేజీలు నిర్మించక పోవడం వల్ల మురుగు నీరు రోడ్ల మీదికి ఇండ్లలోకి వచ్చి చేరుతుందని, దుర్వాసనతో వీధుల్లో తిరగడం ఇబ్బందికరంగా ఉందని వారున్నారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్ల దోమలకు నిలయంగా మారి ప్రజలు అనారోగ్య బారిన పడే ప్రమాదం ఉందని, బ్లీచింగ్ పౌడర్, దోమల మందు కూడా కొట్టడం లేదని, వెంటనే సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మించి పారిశుద్ధ్యం సక్రమంగా నిర్వహించాలని వారు కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో మండలంలో అన్ని గ్రామాలలో ప్రజా సమస్యలను గుర్తించి, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తుందని వారు తెలిపారు. ఈ సిపిఎం మండల కమిటీ సభ్యులు కోమండ్ల గురువయ్య, వింజమూరు శివ, కుంచం శేఖర్, తోటపల్లి బాల నారాయణ, ముత్యాల కేశవులు, కోమాండ్ల ఆంజనేయులు, శ్రీను, గణపతి లింగయ్య, ఊర్మిలమ్మ తదితరులు పాల్గొన్నారు

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి..

– జమ్మికుంట సీఐ వర గంటి రవి
ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



వరల్డ్ యాంటీ స్మోకింగ్ డే సందర్భంగా జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి మీడియాతో మాట్లాడుతూ సిగరెట్ తాగే అలవాటు వల్ల అనేక ప్రాణాంతకమైన వ్యాధుల పాలు అయ్యే అవకాశం ఉన్నందున వాటికి దూరంగా ఉండాలని ముఖ్యంగా యువత సిగరెట్లకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. స్నేహితులతో సరదాగా ప్రారంభమై వ్యసనంగా మారి జీవితాలను నాశనం అయ్యే స్థితికి మత్తు పదార్థాలు చేరుస్తాయని కాబట్టి వాటికి దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పిల్లల ప్రవర్తన పట్ల దృష్టి పెట్టాలని అన్నారు. సిగరెట్ అలవాటు అయిన వారికి గంజాయి లాంటి రకరకాల మత్తు పదార్థాలకు ఎడక్ట్ అయ్యే అవకాశాలుంటాయి కాబట్టి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలు ఎవరు వినియోగించినా, సరఫరా చేసిన కఠిన చర్యలు తప్పవని అన్నారు.

# మహేశ్వరం ఆర్టీసీ డిపోలో.... రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ


జేఏసీ నాయకులు కమలాకర్ గౌడ్
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



తెలంగాణ ఆర్టీసీ రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ నాయకులు కమలాకర్ గౌడ్ బాబు రాష్ట్ర నాయకులు మహేశ్వరం డిపోకు విచ్చేసి సమ్మె సన్నాహక సభ మహేశ్వరం ఉద్యోగులను సంబంధించి గేట్ మీటింగ్ పెట్టడం జరిగింది డిపో కార్యదర్శి శంకర్ నాయక్ డిపో ప్రెసిడెంట్ అక్తర్ పాషా వర్కింగ్ ప్రెసిడెంట్ జితేందర్ డిపో ఉద్యోగులు అందరూ పాల్గొన్నారు

# పాత్రికేయుడి కుటుంబాన్ని పరామర్శించిన టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు.

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి దొడ్డ రాజేంద్రప్రసాద్ తండ్రి దొడ్డే నరసయ్య ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాన్ని బుధవారం రోజున తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కొమ్మెర తిరుపతి రెడ్డి పరామర్శించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన వెంట టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి సంతోష్, హుజురాబాద్ డివిజన్ అధ్యక్షులు సౌడమల్ల యోహన్, వలిపిరెడ్డి శ్రీనివాస్, ఖాజా ఖాన్ తోపాటు పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఆదివాసీ విలేకర్

అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబ సభ్యులకు బియ్యం,వంట సామాగ్రి వితరణ
ప్రజా గొంతుక మార్చి 12 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



ములకలపల్లి మండల పరిధి లో రింగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కోంద్రు వెంకటరమణ. గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం నాడు ఆమె దశదినకర్మలకు గాను పత్రిక విలేకర్,ఆదివాసీ సంఘం నాయకుడు గడ్డం ఉదయ్ హాజరై కుటుంబ సభ్యులను ఓదార్చి,కుటుంబ సభ్యులకు మూడువేల రూపాయిలు విలువచేసే 25 కేజీల బియ్యం,వంట సామాగ్రి నీ బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కోంద్రు సుందర్రావు,కారం రాంబాబు,కీసరి వెంకటేశ్వర్లు,సోడే బుజ్జి,మడకం రమేష్ మరియు సోడే సాయి తదితరులు పాల్గొన్నారు.

# కొప్పోలులో సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు..

**ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..**



తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థకు చెందిన సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం గుర్రంపోడు మండలంలోని కొప్పోలు గ్రామంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పుట్లా శ్రీనివాస్ ఆదేశాల ప్రకారం అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి సూచన మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భవాని చక్రవర్తి మాట్లాడుతూ గ్రామంలో మెగా హెల్త్ క్యాంపు లో నిర్వహించడం ఆనందదాయకమని ఈ క్యాంప్ లో భాగంగా బీపీ, షుగర్ ,హెపటైటిస్ బి,హెచ్ఐవి, సిఫిలిస్,టి బి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు కూడా ఇస్తున్నామని ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగపరుచుకోగలరని తెలిపారు.అలాగే గ్రామ పంచాయతీ సెక్రెటరీ గుండగోని సతీష్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రజలందరూ ఈ హెల్త్ క్యాంపు కు వచ్చి రక్త పరీక్షలు చేయించుకొని వారి స్థితిని తెలుసుకొని అందుకు తగినట్టుగా మందులు తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు.అలాగే గ్రామంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించినందుకు సంపూర్ణ సురక్ష కేంద్రం స్టాఫ్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఎం ఎల్ హెచ్ పి సంధ్యారాణి మాట్లాడుతూ జనరల్ గా బీపీ షుగర్ లాగానే హెచ్ఐవి సిఫిలిస్ తదితర సుఖ వ్యాధులు పరీక్షలు చేయించుకుని అందుకు తగిన విధంగా మందులు, సూచనలు తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు. పి పి టి సి టి కౌన్సిలర్ వసంత గారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల వ్యక్తిగత పరిశుభ్రత మీద వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. డి ఎస్ ఆర్ సి కౌన్సిలర్ చింతల లింగస్వామి మాట్లాడుతూ సుఖ వ్యాధులు ప్రబలకుండా ప్రజల్లో అవగాహనతో ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత అందుకు దోహదం చేస్తాయని తెలియజేశారు.మొబైల్ ఐసిటిసి కౌన్సిలర్ అపర్ణ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ నెలకొల్పినటువంటి మొబైల్ ఐ సి టి సి సేవల్ని వినియోగించుకోవాలని తెలియజేసారు. సంపూర్ణ సురక్ష మేనేజర్ రమేష్ మాట్లాడుతు హెచ్ఐవి ఎయిడ్స్ మరియు సేఫిలిస్ గనేరియా వంటి సుఖ వ్యాధులపై అవగాహన పెంచుకోవాలని రిస్క్ ఉన్న ప్రజలందరూ రక్త పరీక్షలు చేయించుకొని సంపూర్ణ సురక్ష కేంద్రం సేవల్ని వినియోగించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన కొప్పోల్ ఎం ఎల్ హెచ్ పి సంధ్యారాణి,ప్రతిమ గ్రామ పంచాయతీ సెక్రెటరీ గుండగాని సతీష్ ,ఏ ఎన్ ఎం సాలమ్మ,ఆశా వర్కర్స్ జయమ్మ,దుర్గ, జ్యోతి, వనజమ్మ నల్లగొండ ఐసీటీసీ డీఎస్ఆర్సీ కౌన్సిలర్ వసంత, అపర్ణ, లింగస్వామి,సంపూర్ణ సురక్ష మేనేజర్ రమేష్ వేణు,శ్రీలక్ష్మి మొబైల్ ఐసీటీసి , తిరుమల చారి ,జయకుమార్ లింక్ వర్కర్ వెంకన్న, మాజీ సర్పంచ్ లింగారెడ్డి, పారిశుద్ధ్య కార్మికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పాముకాటుతో వ్యక్తి మృతి

ప్రజాగొంతుక (పాపన్నపేట మార్చ్ 12)

పాముకాటుతో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని లక్ష్మీ నగర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు...లక్ష్మీనగర్ గ్రామానికి చెందిన వంగపాటి నాగరాజు(53) కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.అప్పుడప్పుడు ఎక్కడైనా పాములు వస్తే వాటిని పట్టేవాడు.మంగళవారం సాయంత్రం కొత్తపల్లి గ్రామంలో ని అనంత పద్మనాభ స్వామి ఫంక్షన్ హాల్ లో పాము వచ్చింది.ఆ పామును పట్టేందుకు అక్కడికి వెళ్లి పట్టే క్రమంలో చేతికి పాము కరిచింది.అక్కడే ఉన్నవారు గమనించి చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.అక్కడినుండి మెరుగైన చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాత్రి సమయంలో మృతి చెందాడు.మృతుడి భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# సామాజిక న్యాయం పాటిస్తూ ఎమ్మెల్సీలుగా కాంగ్రెస్ ప్రభుత్వం నియమించడం హర్షనీయం

జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



సామాజిక న్యాయం పాటిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభ్యుల కోటాలో నలుగురు ఎమ్మెల్సీలుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మిత్రపక్ష పార్టీ అయిన సిపిఐ కి ఒక ఎమ్మెల్సీ ని కేటాయించడం హర్షణీయమని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖ వైద్యులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో బుధవారం పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి బీసీ కులానికి చెందిన వ్యక్తి అయ్యుండి కూడా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, బిఆర్ఎస్ పార్టీ లు సామాజిక న్యాయం పాటించడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు కావస్తున్న సింహభాగం ఉన్న బీసీలకు న్యాయం జరగడం లేదని అన్నారు. ఏఐ సి సి అగ్రనేత రాహుల్ గాంధీ సాహసోపేత నిర్ణయం తీసుకొని ఏ రాష్ట్రంలో జరిగిన విధంగా తెలంగాణలో కులగణన చేపట్టడం చారిత్రాత్మకమన్నారు. బిఆర్ఎస్ పార్టీ సైతం ఎమ్మెల్సీ ని బీసీకి కేటాయించక తప్పలేదు అన్నారు. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీసీలకే ప్రాముఖ్యతను ఇచ్చారని ఈ సందర్భంగా అన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని పాటిస్తూ అమలు చేస్తుందన్నారు. 2011లో జనగణన జరిగిందని, కేంద్ర ప్రభుత్వం 2021లో జనగణన చేపట్టాల్సి ఉండగా ఇంతవరకు జనగణ చేపట్ట లేదని విమర్శించారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ ను అమలు చేస్తుందని అన్నారు. సామాజిక న్యాయాన్ని పాటిస్తూ దేశంలో కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి అధ్యక్షునిగా సామాజిక వర్గానికి చెందిన మల్లికార్జున్ ఖర్గేని, తెలంగాణ రాష్ట్రంలో టిపిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ని నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ సముచితమైన న్యాయం చేసిందని తెలిపారు. బిఆర్ఎస్, బిజెపి, బీసీలకు సముచితమైన ప్రాధాన్యత కల్పించడంలో డైలమాలో ఉన్నాయన్నారు.సూర్యాపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్తా, మాజీ కౌన్సిలర్లు షఫీ ఉల్లా, నిమ్మల వెంకన్న, జ్యోతి కరుణాకర్, యాట వెంకన్న, కర్ణాకర్,ధర్మా, తదితరులు పాల్గొన్నారు

# నేనున్న స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు అందజేసిన పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్


ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు/జూలపల్లి




జూలపల్లి మండల కేంద్రంలో పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ గారు, ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలో సైతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ ఎస్. ఎస్. సి.బోర్డు వార్షిక పరీక్షల సందర్భంగా తగు సూచనలు చేసి ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు అందజేసి వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ గారు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి వారి జీవితంలో ముందడుగు వేయడానికి పదవ తరగతి పరీక్షలు మొదటి మెట్టు అని, కావున ఇలాంటి సందర్భంలో సమయాన్ని వృధా చేయకుండా, తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని గుర్తించి, వారి కళలను సహకారం చేసే విధంగా చక్కని ఏకాగ్రతతో చదివి, మంచి మార్కులతో ఉత్తీర్ణులై వారి భవిష్యత్తును వారే తీర్చిదిద్దుకోవాలని, ప్రతీ విద్యార్థికి ఒక లక్ష్యం ఉండాలని అలా లక్ష్యం పెట్టుకొని చదివి ఆ లక్ష్యాన్ని సాధించే విధంగా ముందడుగు వేయాలని, తద్వారా వారి కుటుంబానికే కాకుండా సమాజానికి ఉపయోగపడే విధంగా గొప్పగా తమను తామే తీర్చిదిద్దుకోవాలని, అలా తీర్చిదిద్దుకోవడానికి విద్యార్థి దశనే అత్యంత కీలకమైనదని, అలాంటి దశలో సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదువుకొని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. రానున్న కాలంలో మీరందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణులై గొప్ప స్థాయికి వెళ్లాలని కోరుకుంటూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాటు నేనున్న స్వచ్ఛంద సేవా సంస్థ కో-ఆర్డినేటర్లు మరియు సభ్యులు ఇలియాస్ అంకూస్ మహమ్మద్, పొలగాని సతీష్, మేర శ్రీను, కంకణాల వెంకటేష్, కొప్పుల శ్రీధర్, మెండ తిరుపతి, లక్కాకుల శ్రీనివాస్, మల్లెత్తుల కనుకయ్య, కన్నం రమేష్, కూసి రాజయ్య, ఎండి అబ్బుమియా, ఆఫీస్, వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సేన - ఎంఆర్పీఎస్ పోరాటానికి సంపూర్ణ మద్దతు

బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ ముదిరాజ్ ప్రజా గొంతుక /షాద్ నగర్



షాద్ నగర్ పట్టణంలో వర్గీకరణ అమలుచేసే వరకు గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 పరీక్షల ఫలితాలు నిలిపివేయాలని ఎంఆర్పీఎస్ నిరసన చేస్తున్న పోరాటానికి బీసీ సేన సంపూర్ణ మద్దతు అందిస్తున్నది. వర్గీకరణ వెంటనే అమలు కావలసిన ఆవశ్యకతను మాదిగలకు న్యాయం అందేలా అన్ని చర్యలు తీసుకోవాలనే మన సంకల్పాన్ని, బీసీ సేన స్పష్టంగా ప్రకటిస్తోంది.బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ, “మాదిగ హక్కుల కోసం మా పోరాటం నిరంతరం కొనసాగాలి. వర్గీకరణ అమలు లేకుండా పరీక్షల ఫలితాలు విడుదల చేయడం మన మాదిగల అర్హత, న్యాయ సాధికారతను కలలు క్షీణపరుస్తుంది. ఈ నిర్దేశాన్ని అవినీతిని, అసమానతలను మరింత వేగవంతం చేస్తుందని మేము భావిస్తున్నాము,” అని వారు అన్నారు.అలాగే, పద్మశాలి మహిళా అధ్యక్షురాలు బీసీ సేన అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి మాట్లాడుతూ, “ఎంఆర్పీఎస్ చేస్తున్న పోరాటానికి మేము పూర్తి మద్దతు ఇస్తున్నాము. వర్గీకరణను వెంటనే అమలు చేయకపోతే, పరీక్షల ఫలితాల విడుదల మాదిగలకు ఎదురయ్యే అన్యాయానికి మరింత దారితీస్తుంది. మన పోరాటాన్ని నిలబెట్టేందుకు, సమాజంలో న్యాయం మరియు సమాన అవకాశాల కోసం ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేయాలని మా ఆశయం,” అని వారు అన్నారు.ఈ పద్ధతిలో, బీసీ సేన మాదిగ రిజర్వేషన్ పోరాటంలో ఉన్న ప్రతి వ్యక్తికి, వారి హక్కుల కోసం, సమాజంలో నిజమైన సమానత్వం సాధించేందుకు, ప్రభుత్వంపై మరియు సంబంధిత అధికారులపై మద్దతు చాటుతూ, వెంటనే వర్గీకరణ అమలును నిర్దేశిస్తూ, పరీక్షల ఫలితాల విడుదలను నిలిపివేయాలని కోరుకుంటోందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సేన ప్రచార కార్యదర్శి చెరుకు మమత, కుమ్మరి నవనీత, బాలమణి ముదిరాజ్, శకుంతల రెడ్డి, లక్ష్మి గౌడ్, సరస్వతి పద్మశాలి, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగో రోజుకు చేరుకున్న ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్ష

ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ ఘనపూర్/ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:



ధర్మసాగర్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం సమీపంలోని మెయిన్ రోడ్డు వద్ద ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగ ఫలితాలను నిలిపివేయాలని చేస్తున్న రిలే నిరాహార దీక్షలు నాలుగోవ రోజుకు చేరుకున్నాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెస్ పిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నా అని నిండు అసెంబ్లీలో చెప్పి వర్గీకరణ అమలు చేసి వర్గీకరణ ద్వారానే ఉద్యోగ నియామకాలను ఫలితాలను భర్తీ మరియు విడుదల చేస్తానని చెప్పి తీర సమయానికి మాదిగలను నమ్మించి మాలలకు మేలు చేస్తూ మాదిగల గొంతులు కోస్తున్నాడు గతంలో రేవంత్ రెడ్డి మాదిగలు చేయబట్టే మాదిగల ఓట్లతోనే నేను జడ్పిటిసి అయ్యాను ఎమ్మెల్యే అయ్యాను ఎమ్మెల్సీ అయ్యాను సీఎం అయ్యాను అని అనేక ప్రగల్భాల్ పలికి తీర సమయానికి మాలల ఒత్తిడికి తన సీఎం పదవిని కాపాడుకోవడానికి మాదిగలకు తీరని అన్యాయం చేస్తున్నాడు కావున రేవంత్ రెడ్డి మీ యొక్క రాజకీయ భవిష్యత్తును భవిష్యత్తులో మాదిగలు తగిన గుణపాఠం చెప్పి నిన్ను రాజకీయ సమాధి చేస్తారని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి మాదాసి అబ్రహం.బిజెపి నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ పెనుమండ్ల వెంకటేశ్వర్లు.సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి.మద్దెల ఎల్లేష్. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సిపిఐ మండల కార్యదర్శి కొట్టే వెంకటేశం.ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ మాదిగ.విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు మాదిగ.మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు మాదిగ. ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కొట్టే శంకర్ మాదిగ. ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కొట్టే కళ్యాణ్ మాదిగ. ఎమ్మార్పీఎస్ మండల నాయకులు గంగర బిక్షపతి. ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పుట్ట ప్రణయ్ మాదిగ. సిపిఐ మండల నాయకులు సింగపురం కొమురయ్య.వల్లపు గట్టుమల్లు.కర్ర రాజిరెడ్డి.కొట్టే లింగయ్య.తదితరులు పాల్గొన్నారు...




# ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, మునగాల :

మండల పరిధిలోని ముకుందాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు తమదైన శైలిలో పాఠాలు బోధించారు.చిన్నారుల వివిధ వేషధారణలు ఆకట్టుకున్నాయి.ఈ వేడుకలకు ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు,కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఈ.రామ్మూర్తి, సీఆర్పీ కామల్ల కోటేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తూరి బిక్షం, ఉపాధ్యాయులు శ్రీరాం నాగార్జున, పాఠశాల ఓఎస్ రవి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పారిశుద్ధ పలను పరిశీలించిన ఎంపీడీవో



ఎలిగేడు మండలంలో ని దూళికట్ట ఎలిగేడు లోకపేట లాలపల్లి గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమంలో క్రీడ ప్రాంగణం లో పిచ్చి మొక్కలు తొలగింపు ,ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో భాస్కరరావు గ్రామాలలో తాగునీటి ఎత్తండి లేకుండా చూడాలని గ్రామ కార్యదర్శులకు సూచనలు చేశారు , ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ, గ్రామా పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట భూమి పూజ కార్యక్రమం

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(నవీన్):



వరంగల్ తూర్పు 35వ డివిజన్ శివనగర్ లో అంబేద్కర్ సంఘ సభ్యులు,వివిధ పార్టీ నాయకులు విగ్రహ ప్రతిష్ట భూమి పూజ కార్యక్రమం చేసి,కొబ్బరికాయలు కొట్టి కార్యక్రమం జరిపించారు.ఇట్టి కార్యక్రమంలో గంట రవికుమార్,రేణుకుంట్ల శివ,రేణుకుంట్ల దాస్,35వ డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్,మెరుగు అశోక్,గడ్డం రవి,సంఘీ ఎలేందర్,మేకల రవి,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పోలేపాక నరేందర్,సింగిరెడ్డి ఉపేందర్,బాల్య కుమార్,షారుక్,శైలేందర్,సింగిరెడ్డి యాదగిరి,అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు,వివిధ రాజకీయ పార్టీ నాయకులు 35వ డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# అగ్నికి ఆహుతైన పశుగ్రాసం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ప్రతినిధి: మార్చి 12

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని శివాలయం కు అతి సమీపంలో ఉన్న ఆవుల పోషణ నిమిత్తం దాతలు అందజేసిన పశుగ్రాసం ( గడ్డి కట్టలు) ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగి అగ్నికి ఆహుతి అయ్యాయి దాదాపు 50 వేల రూపాయల వరకు నష్టం వాటిల్లింది శివసేవకులుతెలిపారు మరి కొంత మంది దాతలు ముందుకు వచ్చి పశుగ్రాసాన్ని అందజేయాలని విజ్ఞప్తి చేశారువేసవికాలం సమీపిస్తున్న సమయంలో మరిన్ని అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పట్టణ ప్రజలు భయాందోళన చెందుతున్నారు అలాగే రాయికల్ పట్టణంలో అగ్నిమాపక శకటం అందుబాటులోకి తేవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు.







# సూరారం విశ్వకర్మ కాలనీ మహిళా సమాఖ్య ఔదార్యం

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం డివిజన్ విశ్వకర్మ కాలనీలో మహిళా దినోత్సవం సందర్భంగా విశ్వకర్మ కాలనీ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బెజ్జంకి లత , కాలనీ, కాలనీ అధ్యక్షులు కె.శ్రీనివాస్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి సదానందం చేతుల మీదుగా పుట్టుకతో వికలాంగుడైన ఒక 25 సంవత్సరాల అబ్బాయికి వీల్ చైర్ అందించారు.ఈ సందర్భంగా కాలనీ మహిళలు మాట్లాడుతూ మహిళా దినోత్సవ సందర్భంగా ఒక వికలాంగుడికి మా వంతు సహకారంగా వీల్ చైర్ అందించడం చాలా సంతోషకరమని అన్నారు. అనంతరం మహిళలను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు. కాలనీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అలాగే మహిళలని గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు మానస,సరిత,లత నిర్మల,సామ్రాజ్యం,సుధా ,మహిళలు వారితోపాటు కాలనీవాసులు వాసు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు....




# మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా గట్టు శ్రీనివాస్ ప్రమాణస్వీకారం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



టేకుమట్ల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ జిల్లా నాయకులు తెలంగాణ రాష్ట్ర పర్యటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ముఖ్య అనుచరుడు గట్టు శ్రీనివాస్ బుధవారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా గట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కి, మాజీ మంత్రి జానారెడ్డికి, నల్గొండ పార్లమెంటు సభ్యులు రఘువీర్ రెడ్డికి, టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి కి, కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ ను మార్కెట్ కార్యదర్శి సంతోష్ కుమార్ శాలువాతో సన్మానించి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల జిల్లా కేంద్రంలో బాల భవన్ పునరుద్ధరణ చేయండి.

అదనపు కలెక్టర్కు వినతి పత్రం సీనియర్ న్యాయవాది భీమ్ సే న్ రావు,
గద్వాల జిల్లా ప్రతినిధిమార్చి 12( ప్రజా గొంతుక ):



జిల్లా కేంద్రంలో 1987 సంవత్సరం పూర్వము స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే స్వతంత్ర సమరయోధుడు పాగ పుల్లారెడ్డి వారి ఆధ్వర్యంలో గద్వాల సంస్థానంలో కలలకు వైభవం ఏ విధంగా కొనసాగిందో అదేవిధంగా, విద్వత్ గద్వాలగా బిరుదున్న ప్రాంతంలో కలలు అంతరించకుండా, కళా పోషణ జరగాలని, పూర్వ వైభవం కొనసాగించాలని, నృత్య, సంగీత స్కూల్ ఏర్పాటు చేసినారు. 1987 సంవత్సరంలో అప్పటి ఉమ్మడి జిల్లా డీఈవో ఇస్క వసంత్ కుమార్ గారు విచ్చేసి, స్కూల్ సందర్శించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న జోహార్ బాల భవన్ హైదరాబాదుకు అనుబంధంగా ప్రభుత్వ ఆధీనంలో కొనసాగించుటకై విన్నవించగా. శ్రీ పాక పుల్లారెడ్డి జోహార్ బాల భవన్ హైదరాబాద్ వారితో సంప్రదించి అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అప్పుడున్న కలెక్టర్ సి ఆర్ బిస్వాల్ తో, చర్చించి ప్రభుత్వంలో విలీనం చేయగా అప్పుడున్న కలెక్టర్ 1987 సంవత్సరంలో అధికారికంగా సంగీత నృత్య కళాశాలను అధికార ఉత్తర్వులు జారీచేశారు. దీని హైదరాబాద్ బాల భవన్ కు అనుబంధంగా కొనసాగిస్తూ.. గద్వాల్ సబ్ కలెక్టర్ చైర్మన్గా డీఈవోకన్వీనర్ గా.. సభ్యులుగా.. స్వర్గీయ పాగ పుల్లారెడ్డి ప్రభుత్వ బాలికల హెడ్మాస్టర్ నెంబర్ గా శ్రీ శంకరయ్య గారు రిటైర్డ్ ఇంగ్లీష్ అధ్యాపకులను, సూపర్డెంట్ గా అనంతరం రామ్ రెడ్డి సూపర్డెంట్ గా, స్వర్గీయ గజేంద్రం శ్రీ కాశీనాథ్ శ్రీ సామవేదం వేణుగోపాల చార్యులు అలాగే ఇతర సభ్యులు బాల భవన్ కు సేవలు అందించారు. గతంలో బాలభవన్లో నృత్య కళాశాలలో శిక్షణ పొందిన చిన్నారులు దేశ స్థాయిలో మరియు రాష్ట్రస్థాయిలో నృత్యం సంగీతంలో ఎన్నో అవార్డులు పొంది గద్వాల బాల భవన్ పేరును స్థిర స్థాయిగా నిలిపినారు. అనేకమంది గవర్నర్లు బీహార్ గవర్నర్ స్వర్గీయ పెండేకంటి వెంకటసుబ్బయ్య, మరియు మాజీ ప్రధాని శ్రీ పీవీ నరసింహారావు, టిడిపి ప్రభుత్వంలో అప్పటి మంత్రి స్వర్గీ ఎల్లారెడ్డి, అప్పటి గద్వాల శాసనసభ్యులు డి కే.భరత సింహారెడ్డి, డికె అరుణమ్మ, అప్పుడు జిల్లా పరిషత్ చైర్మన్లు వెంకట్రావు, సీతా దయాకర్ రెడ్డి, అప్పటి ఎంపీ శ్రీ జితేందర్ రెడ్డి, ఆనాటి కలెక్టర్లు, శ్రీ బిశ్వర్, శ్రీ అనంతరం, శ్రీ కృష్ణయ్య, శ్రీ మధుసూదన్ రావు, ప్రభుత్వ నిధులు సమకూర్చి వీరంతా బాల భవన్ విస్తరణకు ఆడిటోరియంకు షాపింగ్ కాంప్లెక్స్ కు అభివృద్ధికి తోడ్పాటు అందించారు. దక్షిణాది సంగీత నృత్య పితామహుడు భారత ప్రభుత్వంతో ఎన్నో అవార్డులు అందుకున్న శ్రీ నటరాజ్ కల రామకృష్ణ, కళా కృష్ణ, ఎన్నో ప ర్యాయాలు బాల భవన్ వచ్చేసి ఇక్కడివిద్యార్థులకు కలలు సంగీతమును బోధించి కళాకారులుగా తీర్చిదిద్దిన ఘనత వారిది. గతంలో ఎన్నో కార్యక్రమాలు బాల భవన్ లో వైభవంగా జరిగాయి అయితే నేడు అ వైభవాలు కనబడడం లేదు క్రమేపి బాల భవన్ వైభవము తగ్గుతూ.. సంగీతం కలలు అంతరించిపోయే పరిస్థితి ఉన్నది కావున కలలకు సంగీతం సాంస్కృతి క కార్యక్రమాలకు నిలయమైన గద్వాల చరిత్రకు బాల భవన్ ను పూర్వ వైభవంగా కొనసాగించుటకు నూతన కమిటీ పునరుద్ధరించాలని బాల భవన్ అభివృద్ధి తోడ్పాటు చేయాలని సీనియర్ న్యాయవాది భీమ్ సే న్ రావు మాజీ సీనియర్ కౌన్సిలర్, సీనియర్ న్యాయవాది అదనపు కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు.

# మహిళా హక్కుల సారధి ఐద్వా పోరాటాలతోనే సాధికారత సాధ్యం.

కారంపూడి ధనలక్ష్ము ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి
(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: హాలియా: మార్చి:12



ఐద్వా ఆవిర్భవ దినోత్సవంసందర్భంగా హాలియాలో లో ఐద్వా జెండావిష్కరణ.మహిళా హక్కుళా సారధి ఐద్వా నిర్వహిస్తున్న పోరాటాలతోనే మహిళా సాధికారత సాధ్యమని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శ కారంపూడి ధనలక్ష్మి తెలిపారు.ఐద్వా ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా హాలియాలో ఐద్వా జెండాను కారంపూడి ధనలక్ష్మి ఎగురావేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1981 లో మార్చ్ 12న ఐద్వా ఏర్పడిందని ఇది భారతదేశంలోని ప్రగతిశీల మహిళా ఉద్యమంలో ఒక ప్రముఖ సంస్థగా అవతరించిందని తెలియజేశారు.ఐద్వా ప్రధానంగా మహిళల హక్కులను, లింగ సమానత్వాన్ని, సామాజిక న్యాయాన్ని, నిర్ధారిత కూలీ హక్కులను, విద్యా మరియు ఆరోగ్య హక్కులను రక్షించడానికి పని చేస్తుందని అన్నారు. ముఖ్యంగా మహిళలపై హింసకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్న దని తెలిపారు. ఆర్థిక స్వావలంబన కోసం మహిళల సంఘటిత ఉద్యమాలు నిర్వహించే ఏకైక సంఘం ఐద్వా అన్నారు. లింగ వివక్షను వ్యతిరేకించడం,కూలీ, వ్యవసాయ కార్మిక మహిళల హక్కుల కోసం పోరాటంనిర్వహించడం గృహ హింస నిరోధక చట్టాల అమలు కోసం కృషి చేసిందని అన్నారు. ఐద్వా దేశవ్యాప్తంగా లక్షలాది మంది మహిళలను తన ఆశయాలకు అనుసంధానించిదని, ఇది మహిళల సామాజిక, రాజకీయ మరియు ఆర్థిక పురోగతికి అంకితమై పని చేస్తోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు వలన పేదరికం, దరిద్రం, నిరుద్యోగం పెరిగి పోయిందన్నారు. మోడీ పాలనలో మహిళాల పైన దాడులు పెరిగి పోయాయాని, మణిపూర్ మహిళలను చిత్రవదలకు గురించేసిన నిందితులను కాపాడటమంటే మహిళా వ్యతిరేక ప్రభుత్వమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. స్త్రీలుతమకు తామే సంగతితం కావాలని, ప్రజాసంఘాలతో, కార్మిక, రైతు, యువత, విద్యార్థుల తో కలిసి మెలిసి పనిచేస్తూ ప్రజల హక్కుళా సాధనకోసం ఉద్యమాలు నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఐద్వా నాయకులు కవిత బుజ్జి ఉమా, దుర్గా ముత్యాలమ్మ రాణి మంజుల పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్య సాధన కు ఎస్సీ ఎస్టీ బిసిలు బిఎస్పీ ని బలపర్చాలి.తడికల శివకుమార్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు.బహుజన రాజకీయ అధికార సాధనకు బహుజనులైన ఎస్సీ ఎస్టీ బిసి,మైనారిటీ ప్రజలు ఐక్యంగా పోరాడాలని అందుకు బహుజన్ సమాజ్ పార్టీ ని ఎంచుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్ చార్జ్ తడికల శివకుమార్ అన్నారు.మణుగూరు పట్టణం లో పినపాక నియోజకవర్గ అధ్యక్షులు సత్యవరప్రసాద్ ఆద్వర్యంలో నిర్వహించిన పినపాక నియోజకవర్గ సమీక్షా సమావేశం కార్యక్రమం లో ముఖ్య అతిథి గా పాల్గొనేందుకు మణుగూరు వచ్చిన ఆయన ఈ వ్యాఖ్య లు చేశారు.వేల సంవత్సరాలు చదువుకు,సంపదకు,సామాజిక గౌరవానికి దూరం గా ఉన్న బహుజన జన జాతులన్ని ఐక్యంగా పోరాడి రాజకీయ అధికారాన్ని సాదించి తమ బానిసత్వాన్ని తామే తొలగించుకోవాలని అందుకు బహుజన్ సమాజ్ పార్టీ సరైన వేదిక అని దాన్ని బలపరచడానికి బిఎస్పీ లో చేరాలని పిలుపునిచ్చారు.ఈ సంధర్భంగా పార్టీలో చేరి న పండా పరంజ్యోతి,కొర్సా రవి లను కండువా కప్పి చేర్చుకున్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కోశాధికారి పీకా మల్లికార్జున్,జిల్లా ఇసి మెంబర్ పాక వెంకటేశ్వర్లు,కొప్పెర మహేష్,పరాలగౌతమ్,తదితరులు పాల్గొన్నారు.







# ధూమాపానం ఆరోగ్యానికి హానికరం

ప్రభుత్వ ఉపాధ్యాయుడు సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్


ప్రజా గొంతుక న్యూస్,(మార్చి12) సూర్యాపేట:

ధూమాపానం ఆరోగ్యానికి హానికరమని సూర్యాపేట జిల్లా గోరెంట్ల ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ వద్ద బుధవారం జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ధూమాపానం దుర అలవాటు వలన బిపి, హృద్రోగ స్ట్రోక్, ఊపిరితిత్తుల సంబంధమైన వ్యాధులకు గురవుతూ అధికమరణాలు సంభవిస్తున్నాయని ప్రజలు ధూమపానాన్ని విడనాడాలని కోరుతూ విస్తృత అవగాహన కల్పించారు.ఇటీవలి కాలంలో అత్యధికమంది సిగరెట్లు, పొగాకు త్రాగడం వలన 70 ప్రమాదకరమైన రసాయన పదార్థాలు, నికోటిన్ విడుదలవుతూ క్యాన్సర్, ఇతర వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధూమపానానికి అలవాటు పడటం వలన ప్రాణవాయు స్థాయి తగ్గి అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. కావున ధూమాపానానికి స్వస్తి పలకడం ద్వారా బీపీ స్ట్రోక్, ఊపిరితిత్తులు మెరుగుపడతాయని దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.

# ఎల్ ఆర్ ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు

ప్రభుత్వం భూమి రెగ్యులరైజేషన్ స్కీమును ప్రవేశపెట్టిందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో భాస్కరరావు తెలిపారు మండలంలో 19 మంది ఎల్ ఆర్ ఎస్ క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్నారని మార్చి 31 లోపు కట్టినట్లయితే 25% వెసలు బాటు ఉంటుందన్నారు ఎల్ ఆర్ ఎస్ ద్వారా భూముల విలువ పెరగడంతో పాటు ప్రభుత్వము నుండి అనుమతులు సులభంగా పొందవచ్చు అన్నారు సేల్ డీడ్ ప్రకారము చట్టబద్ధంగా రెగ్యులరైజేషన్ అవుతుందన్నారు చట్టపరమైన వివాదాలు లేకుండా సహాయపడుతుందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు



# కట్ట మైసమ్మ గుడిలో ధ్వజస్తంభనా ప్రతిష్ట,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి, రామచంద్రాపురం మార్చి 12,

ఈరోజు తెల్లాపూర్ మున్సిపాలిటీ లోని నాగులపల్లి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కట్ట మైసమ్మ మరియు ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమానికి ముదిరాజ్ సంఘం నాగులపల్లి సభ్యులు ఆహ్వానించడం జరిగింది . మాజీ కార్పొరేట్ తొంట అంజయ్య కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది వారికి ఆలయ కమిటీ సభ్యులు ముదిరాజ్ సంఘం మరియు మాజీ కౌన్సిలర్ అందరూ ఘనంగా సన్మానించారు

# ప్రగతి గ్రామ సమైక్య మహిళా దినోత్సవ వేడుకలు

ఎస్.ఆర్.కె.టి స్కూల్ మేదర బస్తి సహకారంతో వేడుకలు ప్రజా గొంతుక న్యూస్ మార్చి 12 /కొత్తగూడెం జిల్లా



చుంచుపల్లి మండలం గౌతమ్ పూర్ ప్రగతి గ్రామ సమాఖ్య వివో పద్మ ఆధ్వర్యంలో ఎస్ ఆర్ కే.టి స్కూల్ మేదర బస్తి కొత్తగూడెం వారి సహకారంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా సింగరేణి గౌతమ్ పూర్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనిన డాక్టర్ సాగరిక గైనకాలజిస్ట్ మాతా శిశు ఆస్పటల్ రామవరం డిస్టిక్ మిషన కోఆర్డినేటర్ రూప పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల సమానత్వం ఇంటి నుండే ప్రారంభం కావాలని నిరంతరం మహిళను గౌరవించాలని ఇంట్లో మగ పిల్లలను ఆడపిల్లలను సమానంగా చూడాలని వారన్నారు. సమాజంలో పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కులు కలిగి ఉండాలని విద్యా ఉపాధి రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరగాలని ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో మహిళలు కీలక స్థానాలను అధిరోహించాలని వారన్నారు. మాజీ చైర్పర్సన్ సీతా లక్ష్మీ మాట్లాడుతూ భర్త కాపు కృష్ణ ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి రావడం జరిగిందని అంతకుముందు టీచర్గా పని చేశానని మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పురుషులతో సమానంగా ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉన్నారని అన్నారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించిన కార్యానిర్వహకులు వివోఏ పద్మ రత్నకుమార్ ని అభినందించిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ టిఆర్ఎస్ నాయకురాలు కాపు సీతాలక్ష్మి.. ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లేని నా మాట్లాడుతూ చదివే మహిళ సాధికారతకు ప్రధాన ఆధారమని అమ్మాయిలు చదువు ఆ కుటుంబానికి వెలుగునిస్తుందని తల్లిదండ్రులు తమ కుమార్తెకు పూర్తి స్వేచ్ఛనిస్తూ మంచి విద్యను అందించాలని వారు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని వారన్నారు. మహిళల కొరకు ఇందిరా శక్తి అనే కార్యక్రమాలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్ని రంగాల్లో మహిళలు ఉండాలని ప్రభుత్వం ఇటువంటి ఏర్పాట్లు చేస్తున్నారు. అన్ని పథకాలు మహిళా చేతుల్లోనూ ఉంటున్నాయని భర్త వంద రూపాయలు ఇవ్వు అనే పరిస్థితి వచ్చిందని మహిళా విజయమని అన్నారు. అనంతరం డిస్టిక్ కోఆర్డినేటర్ రూప మాట్లాడుతూ ఈ సంక్షేమ శాఖలో ట్రాన్స్లేటర్ మహిళలు బాలికలు అందరికీ అండగా ఉంటుందని ఎవరైనా మనకు కష్టం వస్తే 181 కి కాల్ చేయవచ్చు అని మీకు ఏ కష్టం వచ్చినా ముందుగా చెప్పుకోవాలని వారు అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించిన ప్రగతి గ్రామ సమాఖ్య. గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. అనంతరం వందమంది మహిళలను సన్మానించడం జరిగింది. ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పంచాయతీ మహిళ సెక్రటరీలను శ్వేత మండల సమైక్య సీసీలు చుంచుపల్లి మండల వివో ఏల కు బొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించిన ప్రగతి గ్రామ సమైక్య. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా లందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన ప్రగతి గ్రామ సమాఖ్య అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల ఆర్గనైజర్ రత్నకుమార్.ఈ కార్యక్రమంలో మహిళా దినోత్సవ కమిటీ సభ్యులు ఉమా సుమ లావణ్య మల్లేశ్వరి మహిళ సాదరిక సభ్యులు సాహితీ ప్రియాంక సీసీలు భాగ్యమ్మ సత్యవతి పంచాయితీల మహిళా సెక్రటరీలు జక్కంపూడి షర్మిల అజ్మీరా ఇందిరా దండబోయిన లలిత బూదకూరి నర్మదా బానోతు భూమిక వివో ఏలు స్వర్ణ రేఖ రేష్మా రోస్ రమ జయ జాల విజయ కావ్య మై మున్నీసా స్వరూప లక్ష్మి యమునా శ్రీలత లావణ్య సంకీర్తన మహేశ్వరి సరిత అకౌంటెంట్ వింధ్య ఎమ్మెస్ అధ్యక్షురాలు రాజకుమారి. అందర్నీ ఉత్తేజపరిచిన యాంకర్ స్నేహ. కార్యక్రమం విజయవంతంలో కృషిచేసిన మాజీ వార్డు నెంబర్ శివ లక్ష్మణ్ సతీష్ గిరి కి కృతజ్ఞతలు తెలియజేసిన ప్రగతి గ్రామ సమైక్య.



# అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట భూమి పూజ కార్యక్రమం


మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(నాగేందర్):

వరంగల్ తూర్పు 35వ డివిజన్ శివనగర్ లో అంబేద్కర్ సంఘ సభ్యులు,వివిధ పార్టీ నాయకులు విగ్రహ ప్రతిష్ట భూమి పూజ కార్యక్రమం చేసి,కొబ్బరికాయలు కొట్టి కార్యక్రమం జరిపించారు.ఇట్టి కార్యక్రమంలో గంట రవికుమార్,కొత్తపెల్లి శ్రీనివాస్,రేణుకుంట్ల శివ,రేణుకుంట్ల దాస్,35వ డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్,మెరుగు అశోక్,గడ్డం రవి,సంఘీ ఎలేందర్,మేకల రవి,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పోలేపాక నరేందర్,సింగిరెడ్డి ఉపేందర్,బాల్య కుమార్,షారుక్,శైలేందర్,సింగిరెడ్డి యాదగిరి,అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు,వివిధ రాజకీయ పార్టీ నాయకులు 35వ డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# శిథిల వ్యవస్థలో జిసిసి భవనం

కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా కొత్త భవనం నిర్మాణం జరిగేనా గదులలో ఎలుకలు,వర్షాలకు తడిసిన బియ్యం

ప్రజా గొంతుక మార్చి 12 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి





ములకలపల్లి మండల కేంద్రంలో గల జీసీసీ భవనం శిథిలావస్థకు చేరిన రేషన్ దారులకు ఇబ్బందిగా మారింది.మండలంలోని సుమారు పదిహేను వందలు రేషన్ కార్డులు కలిగి ఉన్న జిసిసి భవనం.గత 40 సంవత్సరాల క్రితం నిర్మించడం జరిగింది.నేడు పూర్తి గా శిథిలావస్థకు చేరి రేషన్ దారులకు ఇబ్బందికరంగా మారింది.శిథిల వ్యవస్థలో ఉన్న భవనం లో బియ్యం లో మట్టి కలిసి పోతుందని రేషన్ దారులు ఆవేదన పడుతున్నారు.తినే బియ్యం లో మట్టి రాళ్ళు వస్తున్నాయని రేషన్ కార్డు దారులు వాపోతున్నారు.మండల కేంద్రం లో ఉన్న ప్రజల తో పాటు వివిధ గ్రామీణ ప్రాంతాల నుంచి ఆదివాసి గిరిజన ప్రజలు రేషన్ బియ్యం తీసుకోవడానికి వస్తుంటారు ఉంటారు.భవనం అసౌకర్యంగా ఉందని,వర్షాం కురిసిందంటే రేషన్ షాపులో ఉన్న బియ్యం తడిసి ముద్దాయి పోయి విపరీతంగా ఎలుకలు చొరబడి బియ్యం బస్తాలను కొరికి చిల్లులు పెట్టడం వల్ల బియ్యం మట్టిలో కలిసి పోతున్నాయని,మట్టి కలిసిన బియ్యం ప్రజలకు పంపిణీ చేస్తున్నారని మండల కేంద్ర ప్రజలు పలువురు రోధిస్తున్నారు. మట్టితో కూడి,తడిసిన బియ్యం తిని ప్రజలు ఆనారోగ్య పరిస్థితులకు గురవుతున్నారని,కడుపు నొప్పి ఇతర ఆనారోగ్యాలు ఏర్పాడే ప్రమాదం ఉందని ప్రజలు వాపోతున్నారు.వేసవి కాలంలో ప్రజలు బియ్యం తిసుకునేందుకు వస్తే ఎర్రని ఎండలో క్యూ లైన్ లో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని,ఎక్కువ గా జీసీసి లో మహిళలే రేషన్ తీసుకోవడానికి రావడం జరుగుతుంది. ఎండ తీవ్రతకు నిలబడలేక మహిళలు ఆసుపత్రి పాలైన అనేక సందర్భాలు ఉన్నాయి,రేషన్ కార్డుదారులకు మంచినీటి సౌకర్యం ఇతర సౌకర్యాలు లేక రేషన్ దారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి వెంటనే అసౌకర్యంగా శిథిలావస్థకు చేరిన జిసిసి పాత భవనాన్ని తొలగించి నూతన భవనాన్ని నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.



# నిరుపేద జీవితాలకు 'సీఎంఆర్ఎఫ్'తో భరోసా : ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 12 (ప్రజాగొంతుక):

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు భరోసా ఇచ్చి ఆర్థికంగా ఆదుకుంటుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మాదాపూర్ డివిజన్ గోకుల్ ప్లాట్స్ కు చెందిన షాహిద బేగం అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.2,00,000/- రెండు లక్షల రూపాయల సంబదించిన పత్రాలను ఎమ్మెల్యే గాంధీ వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి ఇబ్రహీం, మహమ్మద్ బేగ్ ,పరుశరాం తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రక్తదానం...

ప్రజా గొంతుక హైదరాబాద్హైదరాబాదులోని చిరంజీవి బ్లడ్ బ్యాంకులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి అభిమాని బొడ్డు ప్రవీణ్ పలువురు నాయకులతో కలిసి రక్తదానం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటేనే వైయస్సార్ నమ్మకం జగనన్న అంటే ఒక భరోసా ఒక ధైర్యం ఒక కార్యకర్తకు నేనున్నానని ధైర్యాన్ని నింపే ఏకైక పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఆవిర్భావం నుంచి 15 సంవత్సరాల నుండి పలు సేవా కార్యక్రమాలు చేస్తూ 15 సంవత్సరాల నుండి రక్తదానం చేయడం జరుగుతుంది అని అన్నారు. అభిమానిగా నేను ఎన్నో అవమానాలు ఇబ్బందులు పడ్డ అన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారని ఎవరు ఏం చేసినా భయపడేది లేదని అన్నారు. జగనన్న మీద అభిమానంతో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది అని తెలియజేశారు.



# పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంపెండింగ్ బిల్లులు అందని సర్పంచ్‌లు తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమం సందర్భంగా బచ్చన్నపేట మండలంలోని మాజీ సర్పంచ్‌లను బుధవారం పోలీసులు ముందుస్తుగా అరెస్టు చేశారు. బచ్చన్నపేట మండలం మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి తో పాటు పలువురు మాజీ సర్పంచ్‌లను అరెస్ట్ చేసి, పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. రాష్ట్ర ప్రభుత్వం మాజీ సర్పంచ్‌లపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందంటూ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి ఆరోపించారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీల సర్పంచ్‌లకు రూ.1300 కోట్లు చెల్లించకపోవడం దుర్మార్గమైన చర్య అని ఆరోపించారు. గ్రామ పంచాయతీల్లో వీధి దీపాల నిర్వహణ, అంతర్గత మురుగుదొడ్లు, పల్లె ప్రకృతి వనం, రైతు వేదిక, వైకుంఠ ధామం, మన ఊరు- మన బడి, పల్లె ప్రగతి, జీపీ భవన నిర్మాణాలు వంటి అభివృద్ధి పనులకు సొంత నిధులు వెచ్చించి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. పెండింగ్ బిల్లులు అంద క రాష్ట్రంలోని 12,769 మంది మాజీ సర్పంచులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మీ చెల్లించాలని చెల్లించమని అడుగుతే సర్పంచ్ బిల్లుల చెల్లించమని న్యాయంగా అడుగుతే గత ప్రభుత్వం పెండింగ్లో పెట్టారనే సాకుతో చెల్లించడం లేదన్నారు గత ప్రభుత్వంలో చేసిన కాంట్రాక్టు పనులకు బడ బడ కాంట్రాక్టర్లకు మాత్రం 20% శాతం కమిషన్ తీసుకుని వారికి మాత్రమే బిల్లులు విడుదల చేస్తూ సర్పంచుల బిల్లులు పై ఎలాంటి కమిషన్ రాదని ఉద్దేశంతో సర్పంచ్ల బిల్లులు విడుదల చేయకుండా జాప్యం చేస్తూ సర్పంచ్లను అనేక ఇబ్బందుల గురి చేస్తున్నారని అన్నారు కేవలం కమిషన్ల కోసం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు ఇప్పటికైనా మీకు కావలసిన కమిషన్లు తీసుకుని మా యొక్క పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు బచ్చన్నపేట ఎస్ఐ ఎస్ కె హమీద్ ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండలంలోని పలు గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్‌లను ముందస్తుగా ఆరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.అనంతర సొంత పూచీ కత్తుపై వదిలి పెట్టారు అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచులు నారెడ్ల బాల్ రెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి, కోనేటి స్వామి, మునిని రాజు గౌడ్ , శివరాత్రి రాజ నరసయ్య ,తాతిరెడ్డి శశిధర్ రెడ్డి, పర్వతం మధు ప్రసాద్, మహమ్మద్ ఆజాం తదితరులున్నారు

# ఎల్ఆర్ఎస్ ప్రక్రియను నిరంతరం కొనసాగించాలి.

సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో ప్రత్యేక సిబ్బందిని నియమించాలి. సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్. ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



ప్రభుత్వం భూముల క్రమబద్ధీకరణ కోసం తీసుకొచ్చిన ఎల్ఆర్ఎస్ ప్రక్రియను కట్ ఆఫ్ డేట్ గా కాకుండా నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సావిత్రిబాయి పూలే జాతీయ విశిష్ట సేవా అవార్డు గ్రహీత పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ పై ప్రజలకు ఏర్పాటుచేసిన అవగాహన సదస్సు కు హాజరైన అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ కు తమ యూనియన్ ఆధ్వర్యంలో కలసి వినతి పత్రం అందజేసిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఎల్ఆర్ఎస్ కట్ ఆఫ్ డేటు నిర్ణయించడంతో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారని చెప్పారు. ఈ విషయంపై ప్రభుత్వం పునరాలోచించాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు మాత్రం మున్సిపల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ డబ్బులు చెల్లిస్తేనే సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వం 2020 వరకు రిజిస్ట్రేషన్ అయిన డాక్యుమెంట్లకే ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకోవాలని చెప్పిందన్నారు. 2020 సంవత్సరం తర్వాత కూడా అనధికార వెంచర్ల ప్లాట్లను రిజిస్ట్రేషన్లు అయ్యాయని వాటికి కూడా ప్రభుత్వం ఎల్లారెస్కు అవకాశం కల్పించాలని కోరారు. పదివేల రూపాయలు చెల్లించి సంవత్సరాలు గడుస్తున్న ఓపెన్ ప్లాట్లు క్రమబద్ధీకరణ కాకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం చెరువుకు ఎఫ్టీఎల్ పరిధి 30 మీటర్ల నుండి 200 మీటర్లకు పెంచుతూ తెచ్చిన జీవోను సమీక్షించాలని విజ్ఞప్తి చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో సబ్ రిజిస్టర్ కార్యాలయానికి కేటాయించిన భూమిలో పక్క భవనాన్ని నిర్మించి వసతులు కల్పించడంతోపాటు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్ రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి జిల్లా కోశాధికారి పాల సైదులు మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారి శశి కుమార్ టౌన్ ప్లానింగ్ అధికారి ఉయ్యాల సోమయ్య మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనివాసరావు కలెక్టరు జాయింట్ కలెక్టర్ ప్రజలు మేధావులు ఉద్యమకారులు ఎల్ఆర్ఎస్ సదస్సుకు హాజరయ్యారు జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి అంజయ్య గౌడ్ సూర్యాపేట రియల్ ఎస్టేట్ జిల్లా ఉపాధ్యక్షుడు మాంకాళి ప్రణీత్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ కె బాబా ఉయ్యాల నగేష్ గౌడ్, పంతంగి దశరథ గౌడ్, కోతి నాగయ్య, రవి డాక్యుమెంటు రైటర్ కందిమల్ల మధు భూపాల్ కనకటి మహేష్ బద్దం రాజిరెడ్డి, అయిత గాని, మల్లయ్య గౌడ్, ఆకుల మారయ్య గౌడ్, డాక్యుమెంట్ రైటర్ వీర్లపాటి వెంకన్న, డాక్యుమెంట్ రైటర్ తస్వీరు సతీషు, మున్సిపాలిటీ అధికారులు భార్గవ్, నాగరాజు, మధు, తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే

సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండలం ,చిన్న రామచర్ల గ్రామంలో గ్రామ సమస్యలపై ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న పరిష్కారం కానటువంటి సమస్యలను వెంటనే పూర్తి చేయాలని అన్నారు ఇప్పటికి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు పెన్షన్లు రైతు భరోసా పంట రుణాలు రాక మురికి కాలువలు సక్రమంగా లేక సిసి రోడ్లు పగుళ్లు పట్టి వీధిలైట్లు సరిగా లేక ప్రధానంగా గ్రామంలో వేసిన వరి పంటలు ఎండిపోయి గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు వెంటనే అధికారులు స్పందించి గ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకుని గ్రామ సమస్యలను పరిష్కరించాలని కోరారు లేనిచో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు అన్నెబోయిన రాజు ,పర్వతం నర్సింలు ,గ్రామ శాఖ కార్యదర్శి బుర్రి సుధాకర్ ,పార్టీ సభ్యులు గుడికందుల నాగరాజు, నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు .




# గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో రిసోర్స్ పర్సన్ లకు..... ఏకరూప దుస్తులు అందజేసిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 12 (ప్రజాగొంతుక): అంతర్జాతీయ మహిళ దినోత్సవంను పురస్కరించుకుని చందానగర్ డివిజన్ పరిధిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కల్యాణ మండపంలో సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళ దినోత్సవ వేడుకలలో భాగంగా చందానగర్ సర్కిల్ పరిధిలోని ఆర్.పి ( రిసోర్స్ పర్సన్స్) లకు డ్రెస్ కోడ్ (ఏకరూప) దుస్తులను పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ, డీసీ శ్రీ మోహన్ రెడ్డి కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉషారాణి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆర్ పిలకు డ్రెస్ కోడ్ లు అందచేసి ,కేక్ కట్ చేసి ఎమ్మెల్యే గాంధీ అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ మహిళ లు వంటింటికె పరిమితం కాకుండా అంది వచ్చిన అవకాశాలను పునికిపుచ్చుకొని అన్ని రంగాలలో ప్రావీణ్యం సాధించి ఎంచుకున్న రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. మహిళలు అభివృద్ధిసాధిస్తేఆకుటుంబంముందుకు సాగుతుందన్నారు.వ్యాపారం,సైన్యం,వైద్యం,రాజకీయ రంగాల్లో మహిళలు ముందుకు దుసుకోపోతున్నారన్నారని సమాజం అభివృద్ధి చెందాలన్న ప్రగతి సాధించాలన్నా మహిళలు విద్యా రంగంలో రాణించేలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు మరియు మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.



# ధర్మ జాగరణ మండల సంయోజక్ గా మచ్చ వీర్రాజు నియామకం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల ధర్మ జాగరణ మండల సంయోజక్ గా మచ్చ వీర్రాజు నియామకం సహ సంయోజక్ లుగా గోరింట్ల వెంకటేశ్వరరావు దల్లి సత్యనారాయణ రెడ్డి పాత చర్ల గ్రామం నందు కొలువై ఉన్న శ్రీరామ భక్తాంజనేయ స్వామి ఆలయం నందు ధర్మ జాగరణ సమితి జిల్లా ప్రముఖ్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో సమితి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రముఖ్ గుడిపల్లి యాలాద్రి హాజరైనారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మ విలువలను కాపాడుతూ హిందూ ధర్మ ఆచార సంప్రదాయాలను పరిరక్షించడమే ధర్మ జాగరణ సమితి యొక్క ముఖ్య లక్ష్యం అని ఆయన అన్నారు. అనంతరం ధర్మ జాగరణ సమితి మండల కమిటీని నియమించారు. మండల సంయోజక్ గా మచ్చ వీర్రాజు.సహ సంయోజక్ లుగా గోరింట్ల వెంకటేశ్వరరావు.దల్లి సత్యనారాయణ రెడ్డి.గౌరవ సలహాదారులుగా అయ్యంగిరి నాగేశ్వరరావు.మండల హంసకారిణి కార్యకర్తగా కూరపాటి వీర్రాజు.లను నియమించారు. పాసిగంటి శ్రీదేవి. చక్రపాణి. పుప్పాల వరలక్ష్మి.మడకం దేవయ్య.లను కమిటీ సభ్యులుగా నియమించడం జరిగిందని ఆయన తెలిపారు.




# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ.

(ప్రజాగొంతుక):బచ్చన్నపేట మండలం.జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని రాంచంద్రపురం,యంపీపీ ఎస్ పాఠశాలలో, స్వయంపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమ%శీ%లో విద్యార్థులే ఉపాధ్యాయులై విద్యను బోధించారు,ఎస్. మనుచరణ్, డిఇఓగా, ఎండి హసీం, ఎంఈఓ గా, యం. దుర్గా వర్షిణి హెచ్ఎం గా, ఉపాధ్యాయులుగా,హర్షవర్ధన్, ప్రవస్తి తెలుగు,కే వర్షిణి,బి శరణ్ రోజీ , ఈవీఎస్ గా,వరుణ్ తేజ్, పీఈటి యుగేందర్, పిఏ,హర్షవర్ధన్ గా , ఆంజనేయులు పాఠశాల అటెండర్ గా వ్యవహారించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధులుగా ఎంఈఓ వెంకట్ రెడ్డి , ఎస్సీ హెచ్ఎం బాలకిషన్ రావు, సి ఆర్ పి కరుణాకర్, హాజరైనారు.పాఠశాల హెచ్ఎం నరేంద్రా చారిఅధ్యక్షతన, ఉపాధ్యాయులు, సద్గుణ చారి, ఐలయ్య, గ్రామస్తులు ఆముదాల శ్రీ భూపాల్ రెడ్డి , చంద్రమౌళి, శ్రీ బాలరాజు, నాగరాజ్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు త్రాగునీటిని అందించిన జంగిటి విద్యనాథ్



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం గత కొన్ని రోజులుగా జనగామ జిల్లా ,బచ్చన్నపేట మండలం, పడమటి కేశవపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మంచినీరు అందించే ఫిల్టర్ షెడ్ రిపేర్ చేయకపోవడంతో త్రాగునీరు లేక ఇబ్బందులకు గురవుతున్నారని సామాజికవేత్త, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథకు పాఠశాల హెచ్ఎం విజయ తెలియజేయడంతో వెంటనే స్పందించి తన సొంత డబ్బులు 14 వేల రూపాయలు ఖర్చుపెట్టి ఫిల్టర్ షెడ్ ను రిపేర్ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులు త్రాగునీరు తాగుతూ ఇలాంటి సామాజికవేత్త మండలంలో గ్రామంలో ఉండడం గర్వించదగ్గ విషయమని వారికి పాఠశాల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. వారు ఇలాంటి సామాజిక సేవ కార్యక్రమాలు ఇంకా ఎన్నెన్నో చేపట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు వారు తెలియజేశారు.



# కృషి పట్టుదలతోనే ఈ విజయం...

## గ్రూప్ 1 లో 467 మార్కులు మరియు గ్రూప్ 2 లో రాష్ట్ర 8 వ ర్యాంక్ వచ్చిన మిత్రునికి సన్మానం సత్కారం అభినందన

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంబచ్చన్నపేట వాస్తవ్యులు బాల్య మిత్రుడు చిమ్ముల రాజశేఖర్ రెడ్డి కి గ్రూప్ 1 లో 467 మార్కులు మరియు గ్రూప్ 2 లో రాష్ట్ర 8 వ ర్యాంక్ వచ్చిన సందర్భంగా వారి మిత్రులు ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు పైస రాజశేఖర్ మాదిగ మండల మాజీ కో ఆప్షన్ మెంబర్ షబ్బీర్ అహ్మద్ మరియు ఎస్ఎస్ ప్లానర్స్ బచ్చన్నపేట ప్రోప్రయటర్ సద్దాం హుస్సేన్ లు సన్మానం చేసి సత్కరించి స్వీట్ పంచిఅభినందనలుతెలియజేయడం జరిగింది... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృషి పట్టుదల సాధించాలనే తపన ఉంటే ఏదైన సాధించవచ్చు అని నిరూపించిన వారు మా మిత్రుడు రాజశేఖర్ అని వారు అన్నారు...నిజంగా జీవితంలో అనేక కష్ట నష్టలకు తట్టుకొని అనుకున్నది సాధించడం కోసం తను పడిన తపన కోరిక నెరవేరిందని తనకి ఉద్యోగం రావడం మాకు మా గ్రామానికి జిల్లా కు గర్వకారణం అని వారు తెలిపారు.



# బీరప్పను దర్శించుకున్న జంగిటి విద్యనాథ్....

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, తమ్మడపల్లి గ్రామంలో బీరప్ప కామరాతి కళ్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంగిటి విద్యనాథ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి బీరప్ప కామరాతి దేవుళ్ళ ను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్న ప్రజలను చల్లంగా చూడాలని ఆ దేవులకు ప్రత్యేక మొక్కులను చెల్లించారు. ఈ సందర్భంగా సిద్దుల గుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కవిత రాజు, మార్కెట్ మాజీ చైర్మన్ మాసపేట రవీందర్ రెడ్డి, జిల్లెల సిద్ధారెడ్డి,గిద్దల రమేష్, గుర్రపు బాలరాజు, రమేష్ రాములు తదితరులు పాల్గొన్నారు.




# టీబీఎన్ఆర్కేఎస్మండల కమిటీనివిజయవంతం చేయండి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంటి బి ఎన్ ఆర్ కే ఎస్ రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం అన్న ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండల టీబీఎన్ఆర్ కేఎస్ నూతన కమిటీని విజయవంతం చేయాలని ఈరోజు బచ్చన్నపేట మండలంలోని కొన్నే,లింగంపల్లి పడమటికేశవపూర్, ఇటుకలపల్లి గ్రామ శాఖ అధ్యక్షుల వద్దకు వెళ్లి రేపు జరగబోవు నూతన మండల కమిటీకి 10 రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని బచ్చన్నపేట మండల ఇన్చార్జి కొమ్మగల్ల కృష్ణ అన్నారు, మరియు పడమటికేశపూర్ గ్రామంలో ఎర్రోళ్ల అశోక్ మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులకు అందించారు, ఈ కార్యక్రమంలో, రాష్ట్ర కార్యదర్శి అల్వాల ఎల్లయ్య , ప్రచార కార్యదర్శి రోడ్డ రాజు, బచ్చన్నపేట మండల అధ్యక్షులు జేరిపోతుల రాజు, వేములకొండ వెంకట చారి, గంధ మల్ల కిష్టయ్య, బొడ్డు కిష్టయ్య, మొద్దు భాస్కర్, మోత కిష్టయ్య, మండల కోశాధికారి గద్దరాజు రాజు, బిక్షపతి, సుతారి కనకయ్య, యాచారేనీ వెంకటేష్, కర్ణాకర్, జంగిటి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.